# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 18-01-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 336 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## అర్ధాంగిని ఓదార్చిన దర్శకుడు సుకుమార్

ప్రెస్ మీట్‌లో తన అర్ధాంగి తబిత భావోద్వేగానికి గురై కంటతడి పెట్టడంతో దర్శకుడు సుకుమార్ ఆమెను ఓదార్చాడు. పద్మావతి మల్లాది తెరకెక్కించిన 'గాంధీ తాత చెట్టు' చిత్రంలో సుకుమార్, తబిత దంపతుల కుమార్తె సుకృతి వేణి ప్రధాన పాత్రలో నటించింది. బాల నటిగా సుకృతి .. ప్రతిష్ఠాత్మక దాదా సాహెబ్ ఫిల్మ్ ఫెస్టివల్ పురస్కారం ఆమెను వరించాయి.

## షిర్డీలో ఘోర రోడ్డు ప్రమాదం...

మహారాష్ట్రలోని షిర్డీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన నలుగురు మృతి చెందారు. మరో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళితే.. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన కొందరు రెండు రోజుల క్రితం సాయిబాబాను దర్శించుకోవడం కోసం షిర్డీ వెళ్లారు.



## విశాఖ ఉక్కు పరిశ్రమపై కేంద్రం కరుణ..

- విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉంది: మోదీ
- రూ.11.440 కోట్లతో భారీ ప్యాకేజ్ ప్రకటన
- ప్రధాని మోదీకి, కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతున్న కూటమి నేతలు
- ఉక్కు రంగానికి ఉన్న ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నామన్న మోదీ

న్యూఢిల్లీ,జనవరి17,(నిజం చెపుతాం) విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ అంటూ జరుగుతున్న ప్రచారానికి తెర దించుతూ కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్లతో భారీ ప్యాకేజి ప్రకటించిన సంగతి తెలిసిందే. దాంతో కూటమి నేతలు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు.విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి ఏపీ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. నిన్నటి కేంద్ర క్యాబినెట్ సమావేశంలో, విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.10 వేల కోట్లకు పైగా పెట్టుబడిని మద్దతుగా అందించాలని నిర్ణయించామని మోదీ వెల్లడించారు. ఆత్మ నిర్భర భారత్ ను సాధించడంలో ఉక్కు రంగానికి ఉన్న ప్రాముఖ్యతను అర్థం చేసుకుని ఈ చర్య చేపట్టామని వివరించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.




## 'తెలంగాణ రైజింగ్'...

### ప్రధాన ఎజెండాగా సీఎం రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటన....

- సింగపూర్లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ను సందర్శన
- తెలంగాణలో స్కిల్స్ డెవలప్మెంట్ పట్ల అధిక ప్రాధాన్యత
- ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ మధ్య కీలకమైన ఒప్పందం
- క్యాంపస్ పరిశీలన అనంతరం జరిగిన చర్చలు

2

సింగపూర్,జనవరి17,(నిజం చెపుతాం) 'తెలంగాణ రైజింగ్' ప్రధాన ఎజెండాగా సీఎం రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నతాధికారులతో కలిసి సింగపూర్లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ను సందర్శించారు.సింగపూర్ ఐటీఈలో సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి సహా 20 కి పైగా విభిన్న డొమైన్ల పనితీరును ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం పరిశీలించింది. ఆయా రంగాలలో పనిచేస్తున్న నిపుణులు, సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. తెలంగాణలో స్కిల్స్ డెవలప్మెంట్ పట్ల అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో స్కిల్స్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడానికి ముందుకొచ్చిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, సెంట్రల్ కాలేజీతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ మధ్య కీలకమైన ఒప్పందం కుదిరింది.క్యాంపస్ పరిశీలన అనంతరం జరిగిన చర్చలుసంప్రదింపుల మేరకు తెలంగాణాలో స్కిల్స్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో సింగపూర్ ఐటీఈ అధికారులు,యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైఎస్...

## బీఆర్ఎస్ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టింది

- తెలంగాణ 299, ఏపీ 512 టీఎంసీల నీటిని వాడుకునేలా బీఆర్ఎస్ ఒప్పందం
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే కృష్ణా జలాల్లో 70 శాతం వాటా వాదనను లేవనెత్తామన్న మంత్రి
- రాయలసీమ ఎత్తిపోతలు, పోతిరెడ్డిపాడు విస్తరణపై బీఆర్ఎస్ మాట్లాడలేదని విమర్శ

2



హైదరాబాద్,జనవరి17,(నిజం చెపుతాం) కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీల నీటిలో తెలంగాణ 299, ఏపీ 512 టీఎంసీలు వాడుకునేలా ఒప్పందం చేసుకొని రాష్ట్ర ప్రయోజనాలను బీఆర్ఎస్ తాకట్టు పెట్టిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. నీటి వాటాలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం పాపం బీఆర్ఎస్‌దే అన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న ఆ పార్టీ తెలంగాణకు తీరని ద్రోహం చేసిందన్నారు.అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ చేసుకున్న చీకటి ఒప్పందంతో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. తాత్కాలిక కేటాయింపులపై ప్రతి సంవత్సరం సంతకాలు చేసింది వాళ్లు అని ఆరోపించారు. కానీ కృష్ణా జలాల్లో తెలంగాణకు 70 శాతం వాటా రావాలనే వాదనను లేవనెత్తింది తమ కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ నిర్ణయంలో బీఆర్ఎస్ గొప్పతనమేమీ లేదన్నారు.

## చేవెళ్లలో త్వరలో ఉపఎన్నిక రాబోతుంది



- ఉపఎన్నిక వస్తే కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలన్న కేటీఆర్
- కేసీఆర్‌కు ఓటేయడంతో చేవెళ్ల నుంచి స్థానిక ఎమ్మెల్యే గెలిచాడన్న కేటీఆర్
- ఆ తర్వాత రేవంత్ రెడ్డి చంకలో దూరాడని చురక
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2

హైదరాబాద్,జనవరి17,(నిజం చెపుతాం) చేవెళ్ల నియోజకవర్గంలో త్వరలో ఉపఎన్నిక రాబోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోస్యం చెప్పారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... చేవెళ్లలో ఉపఎన్నిక రానుందని, ఆ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను రైతులు, ఆడబిడ్డలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు.




## ఆయుష్మాన్ భారత్ పథకంలో భారీ అవినీతి

- ప్రభుత్వం మారితే ఇందులోని అవినీతి ప్రజలకు తెలుస్తుందన్న కేజ్రీవాల్
- ఇది నకిలీ స్కీం అంటూ సుప్రీంకోర్టు ధృవీకరించిందన్న కేజ్రీవాల్
- ఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ అమలుపై కోర్టుకెక్కిన బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీ

2

న్యూఢిల్లీ,జనవరి17,(నిజం చెపుతాం) కేంద్రంలో ప్రభుత్వం మారి దర్యాప్తు చేపడితే ఆయుష్మాన్ భారత్ పథకంలో జరిగిన భారీ అవినీతి గురించి ప్రజలకు తెలుస్తుందని ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ... ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద కుంభకోణమన్నారు. ఇది నకిలీ స్కీమ్ అని సుప్రీంకోర్టు ధృవీకరించడం తనకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

## ఈ నెల 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

- ఈసారి రెండు విడతలుగా పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు
- జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత సమావేశాలు
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్... మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు

న్యూఢిల్లీ,జనవరి17,(నిజం చెపుతాం) ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి నిర్వహించనున్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజునే ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించనున్నారు. బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగనున్నాయి. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత సమావేశాలు నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న 2025-26 వార్షిక బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఇక, మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి.



## సైఫ్ అలీఖాన్‌పై దాడి ఘటనలో అండర్ వరల్డ్ హస్తం ఉందా?



- అండర్ వరల్డ్ హస్తం కనిపించడం లేదన్న మహారాష్ట్ర హోంశాఖ మంత్రి
- ఈ ఘటన వెనుక దొంగతనం ఉద్దేశమే కనిపిస్తోందని వెల్లడి
- సైఫ్ అలీఖాన్ భద్రతను కోరితే నిబంధనల ప్రకారం ఇస్తామన్న మంత్రి

2

## ఫిలింనగర్ రిలయన్స్ ట్రెండ్స్‌లో అగ్ని ప్రమాదం

- రిలయన్స్ ట్రెండ్స్ నుంచి ఎగసిపడుతున్న మంటలు
- మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది
- ఆస్తినష్టం భారీగానే ఉంటుందని అంచనా



హైదరాబాద్,జనవరి17,(నిజం చెపుతాం) హైదరాబాద్ ఫిలింనగర్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఫిలింనగర్ రిలయన్స్ ట్రెండ్స్‌లో శుక్రవారం వేకువజామున అగ్నిప్రమాదం జరిగింది. విద్యుదాఘాతం కారణంగా ఇక్కడ మంటలు చెలరేగాయని భావిస్తున్నారు. సమాచారం అందడంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. రిలయన్స్ ట్రెండ్స్ నుంచి పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడుతుండటంతో పెద్ద ఎత్తున జనాలు అక్కడ గుమికూడారు.

## మరోమారు ఎన్‌కౌంటర్

- ఛత్తీస్గఢ్ అట్టుడుకుతోంది
- 12మంది మావోయిస్టులు మృతి

జనవరి17,ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో(నిజం న్యూస్)ఛత్తీస్గఢ్ రాష్ట్రం అట్టుడుకుతోంది ఎదురుకాల్పులతో మరోమారు ఎరుపెక్కింది..... బుధవారం పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు.....వివరాల్లోకి వెళితే ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పూజారి కెంకేర్,మారేడుబాక ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అవుతున్నారన్న పక్క సమాచారం అందుకున్న పోలీసు బలగాలు. మావోయిస్టులను చుట్టుముట్టారు.... పోలీసు బలగాలు రాకను పసిగట్టిన మావోయిస్టులు కాల్పులకు తెరలేపడంతో పోలీసు బలగాలు సైతం ఎదురు కాల్పులు జరిపారు.... తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో మొదలైన కాల్పులు దాదాపు బుధవారం సాయంత్రం వరకు కొనసాగినట్లు తెలుస్తోంది...

2



# ఛత్తీస్గఢ్ అట్టుడుకుతోంది... మరోమారు ఎన్కౌంటర్






**మొదటిపేజీ తరువాయి..**

అనంతరం పోలీసు బలగాలు ఆ ప్రాంతాన్ని జల్లెడ పెట్టడంతో 12 మంది మావోయిస్టుల మృత దేహాలు లభ్యమైనట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.మావోయిస్టు పార్టీ పీఎల్‌జీఏ బెటాలియన్ నంబర్ 1కి,సెంట్రల్ రీజినల్ కమిటీకి మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నట్లు పేర్కొన్నాయి..దక్షిణ బస్తర్ అడవుల్లో పెద్ద ఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో బీజాపూర్, దంతెవాడ, సుక్మా జిల్లాలకు చెందిన డీఆర్‌జీ జవాన్లు, కోబ్రా బెటాలియన్, సీఆర్‌ఐపీయూ జవాన్‌లతో సంయుక్తంగా మావోయిస్టుల వ్యతిరేక ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు.దాదాపు 1500 మందికి పైగా సైనికులు ఈ ఆపరేషన్లో పాల్గొన్నట్లు వెల్లడించారు... గురువారం ఉదయం 6 గంటలకు మొదలైన ఎదురు కాల్పులు సాయంత్రం 6 గంటల వరకు కొనసాగినట్లు పేర్కొన్నాయి.సంయుక్త ఆపరేషన్ చేపట్టిన పోలీసు బలగాలు 12 మంది మావోయిస్టులను హతమార్చారు.సంఘటన స్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు.అయితే మృతుల వివరాలు పోలీసు అధికారులు వెల్లడించాల్సి ఉంది.... సౌత్ బస్త ర్ మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు 1.వ బెటాలియన్ కమాండర్ హిడ్మా. బార్సె దేవా ఎన్కౌంటర్లో తప్పించుకున్నట్లు సమాచారం

# గీత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పోరాటం



ఆలేరు జనవరి 17 (నిజం చెపుతాం) గీత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంఘం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని ఆ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దూడల రమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాధం గౌడ్ లు అన్నారు.శుక్రవారం యాదగిరిగుట్టలో ఆ సంఘం మండల స్థాయి సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రభుత్వం తక్షణమే సేఫ్టీ మోకులను అందించాలని అన్నారు.అదేవిధంగా వృత్తి నిర్వహణలో భాగంగా ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి ఎక్స్రేషియా తక్షణమే అందించాలని వారు డిమాండ్ చేశారు.50 సంవత్సరాలు నిండిన గీతా కార్మికులకు అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు.అలాగే ప్రతి గీత కార్మికుడికి ఉపాధి భద్రత కల్పించాలని గీతా కార్మికులకు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు.గీత కార్మికుల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం తాము నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.గీత కార్మికులంతా ఐక్యంగా ఏకతాటి పైకి రావాలని హక్కులు సాధించుకునేందుకు సమస్యలు పరిష్కరించుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఫిబ్రవరిలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఫిబ్రవరిలో మండల జిల్లా కమిటీల నూతన బాధ్యులచే ప్రమాణ స్వీకారం చేయించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఫిబ్రవరిలో సంఘం సమావేశాన్ని యాదగిరిగుట్టలో పెద్ద ఎత్తున నిర్వహించనున్నామని,దీనికి రాష్ట్ర అధ్యక్షులతోపాటు రాష్ట్ర జిల్లా నాయకులు పెద్ద ఎత్తున హాజరవుతారని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ ఆలేరు మండల అధ్యక్షుడు పోతుగంటి సంపత్ కుమార్ గౌడ్,సంఘం సీనియర్ నాయకులు మచ్చ నరసింహ గౌడ్,తోట సత్యం గౌడ్,లక్ష్మణ్ గౌడ్,వెంకటేష్ గౌడ్,హనుమంత్ గౌడ్,లక్ష్మణ్ గౌడ్,యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడవసారి యాదాద్రి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నీలం పద్మ వెంకట్ స్వామి నియామకం..



ఆలేరు జనవరి 17 (నిజం చెపుతాం) మూడవసారి యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియామకం అయిన సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత విప్పు బీర్ల ఐలయ్య ను మరియు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత లను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన స్టేట్ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కో ఆర్డినేటర్ నీలం పద్మ వెంకట్ స్వామి లు,యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ మెంబర్షిప్ ని బట్టి పదవులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.మెంబర్షిప్ టార్గెట్ ను బట్టి రాష్ట్ర అధ్యక్షురాలు 1000 జిల్లా అధ్యక్షురాలు 500 స్టేట్ వైస్ ప్రెసిడెంట్లు 500 జనరల్ సెక్రెటరీలు 300 సెక్రెటరీలు 200 బ్లాకు మండల్ 100 సభ్యత్వాలు చేసిన వారికి మాత్రమే పదవులు ఇవ్వడం జరిగిందని,మెంబర్షిప్స్ ఎవరైతే చేయించుకోలేదో వారికి పదవులు ఇవ్వడం కుదరదని ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు తెలియజేయడం జరిగిందని,గతంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కమిటీ అంతా రద్దు చేయడం జరిగిందని,మెంబర్షిప్స్ ను బట్టి పదవులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలను చేసి ముందంజలో ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 21 డిస్టిక్ ప్రెసిడెంట్లను స్టేట్ వైస్ ప్రెసిడెంట్లు 11 జనరల్ సెక్రెటరీ 6 సెక్రెటరీలు 20 మందితో సభ్యత్వాలను బట్టి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు చేతుల మీదుగా ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీను ప్రజలలోకి తీసుకుపోయి ప్రభుత్వ పథకాలను డోర్ టు డోర్ చేరవేయాలని మహిళా కాంగ్రెస్ మహిళల పైన ఉంటుందని,రాబోయే రోజులలో మహిళలకు ప్రభుత్వం పెద్ద పీటవేస్తుందని అన్నారు.

# కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు విలువ లేకుండా పోయింది

**- పార్టీ కోసం పనిచేసిన వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలి**

**- కరంటోతూ ప్రజ్ఞా నాయక్ ఐఎన్టీయూసి జిల్లా ఉపాధ్యక్షులు**



సంస్థాన్ నారాయణపురం,జనవరి17, (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలంలో 10 పది సంవత్సరాల నుంచి పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కోసం పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.ఈరోజు పార్టీ అధికారంలోకి ఉన్న ఎలాంటి ఆదరణ లేకుండా పోయిందిఅని బయట పార్టీ నుంచి వచ్చిన వాల్లు డబ్బులు కలిగి కార్లలో తిరుగుతూ పార్టీలో చలామణి అవుతున్నారు.ఇలాంటి వ్యక్తులపై కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నామని అని జెండా మోసిన పార్టీ కార్యకర్తలు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,వార్డు మెంబర్ల గా పనిచేసిన వారికి కూడా ప్రస్తుత రాజకీయాలలో దూరం పెడుతున్నారు. అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కంకణాలగూడెం మాజీ సర్పంచ్ కరంటోతు ప్రజ్ఞా నాయక్ ఆరోపించారు.ప్రస్తుతం గ్రామస్థాయిలో ఒక్క కార్యకర్తకు కూడా ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు చేయలేని పరిస్థితి ఏర్పడిందని గ్రామాలలోని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోవాలన్న కార్లలో తిరిగే నాయకులే ఆయన చుట్టూ చేరి సామాన్య కార్యకర్తను వారి సమస్యలు చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వకుండా చేస్తున్నారు అని హైదరాబాద్ పోయినా వాళ్లే క్యాంప్ ఆఫీస్ కి వెళ్ళిన వాళ్ళే గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటన చేసిన వాళ్లే ముందుంటున్నారు అని ఎమ్మెల్యే తో మాట్లాడే పరిస్థితి లేదు అని ప్రభుత్వం ఉన్నా లేనట్టుగానే అనిపిస్తుందని గత 10 పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎటువంటి అభివృద్ధి చెందని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రస్తుత అధికార పార్టీలో ఉన్న కూడా అదే పరిస్థితి ఏర్పడింది అన్నారు.దీనిపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టి పెట్టాలని అన్నారు.ఇప్పటికైనా మునుగోడు ఎమ్మెల్యే గారు పార్టీ కోసం పని చేసే వారు ఎవరు తమ స్వలాభం కోసం పార్టీలు మారే వారు ఎవరో గ్రహించి పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి వారికి నామినేటెడ్ పోస్టులు ఇప్పించలని అన్నారు.సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు న్యాయం చేయాలని మండలంలో జరుగుతున్న కార్యకర్తల ఇబ్బందులను గుర్తించాలని ఎమ్మెల్యే ని కరంటోతు ప్రజ్ఞా నాయక్ కోరడం జరిగింది.

# సంస్థాన్ నారాయణపురం ఏఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ



సంస్థాన్ నారాయణపురం,జనవరి17,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని గుడ్డిమల్కాపురం స్టేజి వద్ద నారాయణపురం పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ ఆధ్వర్యంలో వాహనాల ముమ్మర్ తనిఖీలు చేశారు.ఈ నేపథ్యంలో వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తూ వాహనాలను రోడ్లపై జాగ్రత్తగా నడపాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.

# సింగపూర్‌లోని ఐటీఈలో సీఎం రేవంత్ బృందం

**మొదటిపేజీ తరువాయి..**

ఈ ఒప్పంద కార్యక్రమంలో ఐటీఈ సింగపూర్ అకడమిక్ అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్విందర్ సింగ్, ఐటీఈ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానం మేరకు సింగపూర్ ఐటీఈ ప్రతినిధి బృందం త్వరలోనే హైదరాబాద్లో పర్యటించనుంది. అంతకుముందు, ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులతో కూడిన బృందం సింగపూర్ విదేశాంగ మంత్రి వివియాన్ బాలకృష్ణన్తో విస్తృత చర్చలు జరిపింది మౌలిక సదుపాయాల అభివృద్ధి. ఇంధనం, స్థిరమైన హరిత ఇంధనం, నీటి నిర్వహణ, నదుల పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య నైపుణ్యాల అభివృద్ధి, %×ు% పార్కులు తదితర అంశాల్లో విస్తృత సహకారం, దీర్ఘకాలిక భాగస్వామ్యాలపై ముఖ్యమంత్రి దృష్టి సారించారు. సింగపూర్ పర్యటన అనంతరం స్విట్జర్లాండ్ లోని దావోస్ వేదికగా జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొంటారు.

# ఆయుష్మాన్ భారత్ పథకంలో భారీ అవినీతి

**మొదటిపేజీ తరువాయి..**

ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం లేదు. ఈ నేపథ్యంలో పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం-అభీమ్)ను ఢిల్లీలో అమలు చేయడానికి జనవరి 5లోగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖతో ఒప్పందంపై సంతకం చేయాలని గత డిసెంబర్ 24న ఆమ్ ఆద్మీ ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది.దీనిని ఆమ్ ఆద్మీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌తో కూడిన ధర్మాసనం ఈరోజు ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఆయుష్మాన్ భారత్‌ను అమలు చేయడానికి ఒప్పందం చేసుకోవాలన్న ఢిల్లీ హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది. కేంద్రం, ఇతరుల స్పందన కోరుతూ నోటీసులు జారీ చేసింది.

# సైఫ్ అలీఖాన్‌పై దాడి ఘటనలో అండర్ వరల్డ్ హస్తం ఉందా?

**మొదటిపేజీ తరువాయి..**

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద జరిగిన దాడి వెనుక 'అండర్ వరల్డ్' హస్తం ఉందా?... అంటే అలాంటిదేమీ కనిపించడం లేదని మహారాష్ట్ర హోంశాఖ సహాయ మంత్రి యోగేశ్ కదమ్ పేర్కొన్నారు. ఈ దాడి ఘటనలో అండర్ వరల్డ్ లేదా క్రిమినల్ గ్యాంగ్ ప్రమేయాన్ని ఆయన తోసిపుచ్చారు. ఈ ఘటన వెనుక దొంగతనం ఉద్దేశమే కనిపిస్తోందన్నారు.యోగేశ్ కదమ్ మీడియాతో మాట్లాడుతూ... సైఫ్ అలీఖాన్ మీద దాడి చేసినట్లుగా భావించి ఓ అనుమానితుడిని ముంబై పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. సీసీటీవీలో కనిపించిన వ్యక్తి ముఖానికి దగ్గర పోలికలు కలిగిన వ్యక్తికి నేర చరిత్ర ఉన్నప్పటికీ, ఈ ఘటనతో మాత్రం సంబంధం లేదని పోలీసులు గుర్తించినట్లు చెప్పారు. దర్యాప్తు కొనసాగుతోందన్నారు.క్రిమినల్ గ్యాంగ్ ప్రమేయం ఉందా? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. అలాంటిదేమీ లేదని ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. నిందితుడు చోరీ కోసమే వచ్చినట్లుగా ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తులో వెల్లడైందన్నారు. బెదిరింపులు వచ్చినట్లుగా కూడా సైఫ్ అలీఖాన్ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు. ఆయన ప్రభుత్వాన్ని సెక్యూరిటీ కోరలేదని, అడిగితే మాత్రం నిబంధనల ప్రకారం భద్రతను కల్పిస్తామన్నారు.

# బీఆర్ఎస్ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టింది

**మొదటిపేజీ తరువాయి..**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ద్వారా త్వరగా నీటి కేటాయింపులపై నిర్ణయం తీసుకోవాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలించిందని విమర్శించారు. పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని కూడా అదనంగా మరో 44 వేల క్యూసెక్కులకు పెంచిందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల, పోతిరెడ్డిపాడు విస్తరణ పనులకు ఏపీ అనుమతులు జారీ చేసిన సమయంలో బీఆర్ఎస్ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించిందన్నారు.

# చేవెళ్లలో త్వరలో ఉపఎన్నిక రాబోతుంది



**మొదటిపేజీ తరువాయి..**

చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు కేసీఆర్‌కు ఓటేయడంతో ఇక్కడి ఎమ్మెల్యే గెలిచాడని, కానీ ఇప్పుడా ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి చంకలో దూరాడని మండిపడ్డారు. నియోజకర్గం అభివృద్ధి కోసం అధికార పార్టీలో చేరానని కబుర్లు చెబుతున్నారని విమర్శించారు. మరి ఏడాది పాలనలో ఆరు గ్యారెంటీలు అమలయ్యాయా? రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా అమలయ్యాయా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.రేవంత్ రెడ్డి నోట అన్నీ అబద్ధాలే వస్తున్నాయని, మందికి పుట్టిన బిడ్డలను మా బిడ్డలు అని చెప్పుకుంటున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో వచ్చిన 44 వేల ఉద్యోగాలను తాము ఇచ్చినట్లుగా రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ రైతు భరోసా జమ చేయాలని, లేదంటే రేపు జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు వీపు చింతపండు చేస్తారన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం చేస్తామన్నారు.

# ఎమ్మెల్సీ మల్లన్న జన్మదిన వేడుకలు



మిర్యాలగూడ, జనవరి 17(నిజం చెపుతాం న్యూస్)నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టబద్ధుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్ముడబోయిన అర్జున్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్ముడబోయిన అర్జున్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేసే మల్లన్న జన్మదిన వేడుకలను మిర్యాలగూడలో జరుపుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. నిత్యం పేద ప్రజల కోసం పోరాడుతూ, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న మల్లన్న ఇలాగే మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆశిస్తున్నామని చెప్పారు.త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పేద వర్గాల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, అంజి, గంగాధర్, జోగు శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి, గంగాధర్, సుదర్శన్, సాయి, గుంటూరు నాగరాజు, గడ్డం శ్రీనివాస్, అంకిపాక శ్రీను, కందుకూరు వీటి, జెర్రిపోతుల సైదులు, బత్తుల సురేష్, ఏసు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మునిసిపాలిటీని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేశాం

### - మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్,జనవరి 17(నిజాం చెపుతాం): చౌటుప్పల్ పట్టణాన్ని150 కోట్లతో గత 5 సంవత్సరాల కాలంలో అభివృద్ధి పనులను చేశామని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. చౌటుప్పల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 100 కోట్లు వెచ్చించి సిసి రోడ్లు,విద్యుత్ దీపాలు మరియు డ్రైనేజీ నిర్మాణాల కోసం 90% పనులు పూర్తి చేశామని తెలియజేశారు.12 వార్డులలో కొంత ఎక్కువ తక్కువ జరిగిన పురపాలక వ్యాప్తంగా రాజకీయాలకతీతంగా అభివృద్ధి సాధించడం జరిగిందన్నారు.55 కోట్ల మున్సిపాలిటీ నిధులు,45 కోట్లు టఫ్ ఐడిసి,5 హెచ్ఎండిఏ నిధులతో రోడ్లు మరియు డ్రైనేజీలు,మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు.20 కోట్లతో అమృత పథకం కింద మూడు ఉపరితల ట్యాంకులు నిర్మాణ పనులు జరుగుతున్నాయి అన్నారు.32 కోట్లతో మున్సిపల్ కేంద్రంలో 100 పడకల హాస్పిటల్ నిర్మాణ పనులు కూడా చివరి దశలకు చేరుకున్నాయన్నారు.10 కోట్లతో ఇంటిగ్రేట్ మార్కెట్ నిర్మాణ పనులు,18 కోట్లతో చిన్న కొండూరు రోడ్డు నిర్మాణ పనులు,10 కోట్లతో వలిగొండ రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని తెలియజేశారు.ఇవే కాకుండా తంగడపల్లి రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యాయని, నాగులకుంట సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయని తెలియజేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజన్ తో ఈ ప్రాంతానికి ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీకి ఎల్బీనగర్ నుండి మెట్రో రైలు సౌకర్యం కోసం ప్రతిపాదనలను పురపాలక కౌన్సిలర్లు,అధికారులు, సిబ్బంది,పట్టణ ప్రజలు అనేక రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో చిత్తశుద్ధితో పట్టణ



అభివృద్ధికి కృషి చేశామని ఆయన తెలియజేశారు.కరోనా మరియు వరదల సమయంలో ప్రతినిత్యం ప్రజలతో మమేకమై,ప్రజల మధ్యలనే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి శ్రమించామని తెలియజేశారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి కమిటీ చైర్మన్‌గా ముద్దసాని లక్ష్మారెడ్డి

### -ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

వలిగొండ జనవరి 17 (నిజం చెపుతాం)కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ గుడి కమిటీ చైర్మన్గా ముద్దసాని లక్ష్మారెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్మకర్తలుగా ముద్దసాని జయసింహారెడ్డి, ముద్దసాని మంజుల, మొగిలిపాక పరశు రాములను ప్రమాణ స్వీకారం చేయించినారు. ముఖ్య అతిథులుగా మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారి పాల్గొన్నారు. గుడి చైర్మన్ మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం దేవాలయము గుడిని అన్ని విధాలుగా పాలకమండలి ద్వారా గ్రామ పెద్దల ద్వారా



విరాళ దాతల ద్వారా గుడికి కావలసిన సదుపాయాలు, వాటర్ సౌకర్యము, గుడి మండపము, గుడి చుట్టూ ప్రహరీ గోడ గేటు, ఏర్పాటు చేస్తామని అన్నారు. మామిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి సహకారము, ఎంపీ సహకారము మంత్రి సహకారము తీసుకొని గుడికి కావలసిన మౌలిక వసతులు, అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పబ్బు ఎల్లయ్య గౌడ్ మండల నాయకులు, యుగేందర్ రెడ్డి వెంకటపాపి రెడ్డి వంగాల అశోక్ గౌడ్ రామచంద్ర రెడ్డి రాజశేఖర్ రెడ్డి సహదేవ్ ముద్దసాని మచ్చేందర్ రెడ్డి సిద్దయ్య విశాఖ రెడ్డి అంజిరెడ్డి జక్కల ముత్యాలు గంట బిక్షం నరేందర్ చారి జైపాల్ రెడ్డి నవీన్ రెడ్డి ఆనంద చారి మొగిలిపాక పాపయ్య మొగిలిపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఫ్రీజర్ బాక్స్ అందజేసిన కర్నే ప్రభాకర్

సంస్థాన్ నారాయణపూర్,జనవరి17,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజల కొరకు కర్నె శివలీల జంగప్ప జ్ఞాపకార్థంగా మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ రూ.60 వేల రూపాయల విలువైన ఫ్రీజర్ బాక్స్ ను గ్రామానికి చెందిన శిరీష పౌండేషన్ నిర్వహకులు చెర్క కిరణ్ కుమార్ కు



అందజేశారు.గ్రామస్తులతో కలిసి గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాచకొండ రవి ఫౌండేషన్ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా శిరీష ఫౌండేషన్ నిర్వాహకులు చెర్క కిరణ్ మాట్లాడుతూ మన గ్రామస్తుల ఇబ్బందులను తెలుసుకొని ఫ్రీజర్ బాక్స్ అందజేసిన కర్నె ప్రభాకర్ కి గ్రామస్తుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,శ్రీరాములు నర్సింహ్మ,పాశం కృష్ణ యాదవ్ గ్రామశాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,లారీ బిక్షం,గుండమల్ల సతీష్ కుమార్,ఉప్పల శ్రీను,ఎడ్ల సత్తయ్య,రాసాల వేంకటేష్,చిలువేరు శంకర్,పేరా రమేష్,చిలువేరు వెంకులు, అబ్బనగోని వంశీ,బకారం శ్రీను,చింతకింది ఉషామ్మ,చిలువేరు శేఖర్,లింగస్వామి,పాత్రికేయులు సోమన బోయిన కృష్ణ కుమార్,శికిలమెట్ల ప్రభాకర్, చింతకింది సుధాకర్,పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు ఎంపిక విషయంలో అధికారుల నిర్లక్ష్యం

### - అర్హత కలిగిన వారి అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి
### - రాచకొండ లింగస్వామి ఐఎన్టీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి

సంస్థాన్ నారాయణపురం,జనవరి17,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థన్ నారాయణపురం మండలంలో జనవరి 26వ తేదీన ఇవ్వబోయే రేషన్ కార్డులో రేషన్ కార్డు కావాలని అప్లికేషన్ పెట్టుకున్న వారికి అధికారుల నిర్లక్ష్య వైఖరి క్లియర్ గా కనిపిస్తుంది గతంలో తీసుకున్న అప్లికేషన్లు ఆధారంగా వారిలో సగానికి పైగా మధ్యతరగతి ఉన్నా కూడా వారు ప్రకటించిన జాబితాలో వారి పేర్లు లేకపోవడం చాలా విచారించదగ్గ విషయమని ఐఎన్టియుసి జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ లింగస్వామి అన్నారు. నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామపంచాయతీలో సుమారు 150 మంది రేషన్ కార్డులు కావాలని దరఖాస్తు చేసుకున్నారని కానీ అధికారులు 35 మందికి రేషన్ కార్డ్ ఎంక్వయిరీ కోసం జాబితా ప్రకటించడం జరిగిందని మిగిలిన వారు దిగువ మధ్యతరగతి చెందినవారు కూడా ఈ జాబితాలో లేకపోవడం చాలా విచారించదగ్గ




విషయము అని వారు అన్నారు.ఈ విషయంపై మండల ఎంపీడీవో గారిని ప్రశ్నించగా రెండో విడతలో అప్లికేషన్ చేసుకోవచ్చు అని చెప్తున్నారు కానీ గత 10 పది సంవత్సరాల నుంచి పెళ్లి చేసుకున్న జంటలు ఈసారి కూడా రేషన్ కార్డులు రాకపోతే మళ్లీ ఎప్పుడు వస్తాయని ఆందోళన చెందుతున్నారని దయచేసి స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంపై దృష్టి పెట్టాలని అర్హత కలిగిన పేదలకు రేషన్ కార్డులు వచ్చేలా అధికారులను ఆదేశించాలని వారు కోరారు.

# బహుమతి ప్రధనోత్సవానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,జనవరి17,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఈరోజుతో ముగిస్తున్నది.ఈ నేపథ్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గవర్నమెంట్ లో విజయం సాధించిన జట్లకు బహుమతిని అందించడానికి వస్తున్నారు.టోర్నమెంట్ నిర్వాహకులు ముద్దంగుల నరసింహ్మ,ఉప్పల లింగస్వామి,ఉప్పల నాగరాజు,కొండ శ్రీకాంత్ లకు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.




# బహుజన వర్గాల పక్షాన పోరాడుతున్న కవితక్కతో నిలబడుదాం

### - అండోజు శంకరా చారి

సంస్థాన్ నారాయణపురం,జనవరి17,(నిజం చెపుతాం)మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి అన్నివర్గాలను నిరాశ పరచిన కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెంట తెలంగాణ సమాజం బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు అందోజు శంకరా చారి.శుక్రవారం ఉదయం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుపై ఇందిరాపార్కు వద్ద చేసిన ధర్నా విజయవంతం అయిన సందర్భంగా బీసీ సమాజం తరపున కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ అన్ని వర్గాల ప్రజల తరపున పోరాటాలకు నాయకత్వం వహించి మళ్ళీ కెసిఆర్ సంక్షేమ పాలనను తీసుకురావాలని కోరారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల వాటా తెలకపోతే ఎన్నికలు జరగనివ్వమని,గ్రామ గ్రామాన పెద్దఎత్తున లడాయికి సిద్ధమని అన్నారు.కవిత ని కలిసిన వారిలో మునుగోడు నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు కత్తుల పద్మ యాదవ్,పోకల ఎలిజబెత్,గండు నాగేంద్రబాబు,పూదరి కృష్ణ, వేముడాల రాణి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# మన ఊరు మన కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




మాడుగుల పల్లి మండలం జనవరి 17 (నిజం చెప్తా) మాడుగుల పల్లి మండలం పాములపాడు గ్రామంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అనేక కార్యక్రమాలను పాల్గొని గ్రామ అభివృద్ధి మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కల్యాణ లక్ష్మి చెక్కులను గ్రామంలో ప్రజలకు అందజేశారు మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి మరియు గ్రామ కార్యదర్శి సత్తిరెడ్డి గ్రామ ప్రధాన కార్యదర్శి కునుకుంట్ల సైదులు యాదవ్ లండన్ మరియు మాజీ ఎంపిటిసి కళింగారెడ్డి తీగల సతీష్ యూత్ అధ్యక్షులు అంబేద్కర్ తీగల శ్రీకాంత్ హరికృష్ణ రెడ్డి శోభన్ బాబు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# నెలికంటి పార్వతమ్మ చిత్రపటానికి పూలమాల వేసిన పిల్లి రామరాజు

మునుగోడు జనవరి 17 (నిజం న్యూస్): సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లి కంటి సత్యంగారి తల్లి నెల్లికంటి పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు అన్ యాదవ్ అనంతరం సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురిగి చలపతి, తిరుపాటి వెంకటేశ్వర్లు, బిజెపి మండల నాయకులు దళిత మోర్చా అధ్యక్షులు పందుల యాదయ్య, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రమేష్ యాదవ్, మండలఉపాధ్యక్షులు ఏర్పుల క్రాంతి కుమార్, దళిత



మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పేరుమాల్ల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు...

# చాడ గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి

మోటకొండూరు: జనవరి 17(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలము శారాజీ పేట గ్రామానికి చెందిన రాజశేఖర్ తన రోజు వారి విధంగా ఉద్యోగ్య రీత్యా శుక్రవారం రోజు మోటకొండూరు మండల చాడ గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ పై గుర్తు తెలియని ఐదు గురు వ్యక్తులు



చాడ గ్రామ పొలిమేర వద్ద అతనిని బైక్ అడ్డగించి దాడి చేసి విచక్షణా రహితంగా కొట్టడంతో తీవ్ర గాయాలతో రోడ్ పైన ఉండగా స్థానిక గ్రామస్తులు చూసి 108 ఫోన్ చేసి భువనగిరి ప్రభుత్వా ఏరియా ఆసుపత్రికి తరలించారు. దాడి చేసిన వ్యక్తుల గురించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పేద కుటుంబం పై దాతృత్వం చాటుకున్న నమిల కేదారి గౌడ



### -ఇంటి పైకప్పు నిర్మాణానికి రూ.11 వేల రేకుల అందజేత

రాజపేట,జనవరి17(నిజంచెపుతాం) రాజపేట మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన సిరిపంగా బలనర్సమ్మ ఇంటి నిర్మాణం చేపట్టగా ఆర్థిక ఇబ్బందులకు కారణంగా ఇంటి పై కప్పు నిర్మాణానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న స్వాతి చికెన్ సెంటర్ నమిల కేదారి గౌడ్, నరేష్ గౌడ్ ఇంటి పై కప్పుకు సరిపోయే రూ.11 వేల విలువ గల రేకులను ఇప్పించారు. ఈ సందర్భంగా కేదారి గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగల్లా శ్రీనివాస్, కోయ మల్లికార్జున్, కనుకయ్య,పెద్దోళ్ల కరుణాకర్,కోయ రాజు,సగ్గు లక్ష్మన్,కోయ మధు,కోయ జాన్ ,గోళ్లేన ప్రశాంత్,అవినాష్,చింటూ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 26 నుంచి రైతు భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 17 (నిజం చెపుతాం)పథకాలకు అర్హుల గుర్తింపు విషయమై శుక్రవారం కొత్తకోట, మదనాపురం, ఆత్మకూరు, అమరచింత మండలాల తహసిల్దార్ కార్యాలయాల్లో అధికారులతో వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. అనంతరం పథకాలకు అర్హుల గుర్తింపు సర్వే ప్రక్రియ ఎలా జరుగుతుందో పరిశీలించేందుకు కొత్తకోట మండల పరిధిలోని రాయిని పేట, ఆత్మకూరు మండల పరిధిలోని మూల మల్ల, అమరచింత మున్సిపాలిటీ లోని 9వ వార్డ్ లలో సందర్శించి పథకాలకు అర్హుల గుర్తింపు ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో అనే విషయాన్ని పరిశీలించారు. ఆత్మకూరు మూలమల్ల గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ, ఫీల్డ్ అసిస్టెంట్లు విధుల్లో అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం పై వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.రైతు భరోసా అమలు కోసం మండల పరిధిలో వ్యవసాయేతర, నాలా భూముల గుర్తింపు ప్రక్రియ పకడ్బందీగా, వేగవంతంగా చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయతర భూములను గుర్తించే ప్రక్రియను చేపట్టిన వ్యవసాయ విస్తరణ అధికారులకు తహసీల్దార్, ఎంఏఓ ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ, పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆలస్యం చేయకుండా వ్యవసాయెతర భూములు, లే అవుట్లు చేసినవి, భూసేకరణ చేసినవి తదితర భూములను గుర్తించలన్నారు.కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల జాబితాను వెంటబెట్టుకుని పంచాయతీ కార్యదర్శులు అర్హుల గుర్తింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి మండలంలో ఉన్న జాబ్ కార్డుల ఆధారంగా కుటుంబ ఆర్థిక స్థితిగతులు, వారి పేరు పై ఏమైనా భూమి ఉన్నదా అనే వివరాలు పకడ్బందీగా పరిశీలించాలని సూచించారు. ఉపాధి హామీ కూలీల జాబితా ఆధారంగా వారి ఆధార్ వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు సరిగా ఉన్నాయా లేవా చెక్ చేయాలన్నారు.అదేవిధంగా, ఇందిరమ్మ ఇండ్ల కోసం చేసిన సర్వే ఆధారంగా తయారుచేసిన జాబితాపై సూపర్ చెక్ చేయాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో నిజంగా అద్దెకు ఉంటున్న వారి జాబితాను గుర్తించాలని సూచించారు. ఇల్లు లేని నిరుపేదలకే లబ్ధి చేకూర్చడమే ఈ పథకం లక్ష్యమని సర్వే ఆధారంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు జడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్, బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, డిపిఓ సురేష్, తహసిల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, వ్యవసాయ అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న గంగారం బాలికల ఆశ్రమ పాఠశాల లో మెగా మెడికల్ క్యాంప్..



**- మెడికల్ క్యాంపు పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 17,( నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్, నేతృత్వంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 9:00 లకు గంగారం మండలం బాలికల ఆశ్రమ పాఠశాల నందు గిరిజన ప్రాంతాల ప్రజలకు అత్యుత్తమ మెరుగైన వైద్య సేవలు అందించుటకై నిర్వహించనున్న మెగా మెడికల్ క్యాంప్ కు సంబంధిచిన పోస్టర్ ను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ,19.01.2025. ఆదివారం రోజున గంగారం మండలంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలయందు మెగా మెడికల్ క్యాంప్ ఏర్పర్చి అనుభవగ్యులైన గుండె, కంటి, చెవి ముక్కు, చర్మ వైద్యనిపుణులచే వైద్యం మందులు అందించడం జరిగితుంది.అన్నారు.గంగారంకొత్తగూడ, గూడూరు పరిసర ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోగలరు అని కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి, గూడూరు సీఐ బాబురావు, టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్య, బయ్యారం సీఐ రవి, మరిపెడ సీఐ రాజకుమార్ అధికారులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ







**- ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

చందుర్తి జనవరి 17 (నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు బాపులే, సావిత్రిబాపులే, గౌతమ బుద్ధుడు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు..అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి భూమి పూజ నిర్వహించారు.. మొదట మండల కేంద్రంలోని డా బి ఆర్ అంబేద్కర్,అమరవీరుల స్థూపనికి, చాకలి ఐలమ్మ,రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం గ్రామంలో డప్పు చప్పుళ్ళతో, కోలాటాలో తో ర్యాలీగా బయలుదేరి మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించారు..

**ప్రభుత్వ విప్ కామెంట్స్...**

మహనీయుల విగ్రాలను చూస్తూ మందు తరాల వారు ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలి.. 1827 లో పుట్టిన జ్యోతి రావు పులే ఆనాడే సమాజంలో జరుగుతున్న కుల వివక్షత పై రాజీలేని పోరాటం చేశారు.. చదువుకున్న ప్రాముఖ్యతను గుర్తించి అనాడు అన్నగారిన వర్గాల ప్రజలు చదువుకోడానికి ఎంతో కృషి చేశారు.. తన భార్య అయిన సావిత్రి బాపులే కు చదువు చెప్పి మహిళలు కూడా చదువు అవసరమే అని పేర్కొన్నారు.. ఆ మహనీయుల విగ్రహాలను మన ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రి బాపులే వంటి మహనీయులు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు..గౌతమ్ బుద్ధుడు రాజుగా ఉండి అవన్నీ వదిలేసి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడ్డారు..లౌకిక దేశంలో కుల మతాలకతీతంగా ముందుకు పోతున్నాం.. ఆ మహనీయుల చరిత్రను భావితరాల వారికి అందజేయాలి.. నేను చందుర్తి మండల కేంద్రంలో ఒక పండగ వాతావరణం లో మండల పరిధిలోని అన్ని వర్గాల వారిని కలుపుకొని ఆ మహనీయుల విద్యాల ఆవిష్కరించుకోవడం గర్వకరణం..రాహుల్ గాంధీ పాదయాత్ర చేసిన సందర్భంలో సమాజంలోని అసమానతలు రూపుమాపడానికి చేపట్టాలని నిర్ణయించుకున్నారు.. అందుకు అనుగుణంగా అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న%శీ% ప్రభాకర్ కులగనన బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేశారు.. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల గణన పూర్తి చేశాం..గత ప్రభుత్వం ఆధార బాధరాగా సర్వే చేసి రిపోర్టు బయోట పెట్టలేదు.. గత ప్రభుత్వం గతంలో ఉన్న 34% బీసీ రిజర్వేషన్లను 23% తీసుకువచ్చింది.. వారు బీసీలపై ముసలి కన్నీరు కార్చారు.. రాబోయే ఎన్నికల్లో రిజర్వేషన్ల శాతాన్ని పెంచి ఎన్నికల నిర్వహిస్తాం.. మైనార్టీలకు ఐదు శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్పించింది.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చింది.. బిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు పేద ప్రజలకు ఉపయోగపడే ఒక్క పథకాన్ని కూడా తీసుకురాలేదు.. శ్రీకృష్ణదేవరాయల పుట్టినరోజు సందర్భంగా నేడు విగ్రహావిష్కరణ చేయడం చాలా సంతోషం బిసి బిడ్డగా మీరు నన్ను ఎమ్మెల్యేగా గెలిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ చేశారు.. ఆనాడు ప్రతిపక్షంలో పోరాటం చేసిన సమస్యల పరిష్కారానికి గురి చేస్తున్నాము.. చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వ మనుమతులు తెలియక పోయాయి.. గెలిచిన సంవత్సరంలోపే అనుమతులు తీసుకువచ్చా.. త్వరలోనే మొదటి దశ పనులు ప్రారంభమవుతాయి... మొన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1000 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు... రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తుంది.. అందులో భాగంగా స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం.. ఆనాడు మల్యాల గ్రామానికి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చి 1737 కోట్లతో సాగునీటి ప్రాజెక్టులకు అంకురార్పణ చేశాం.. మధ్యతరగతి భావాజాలాలు ఉన్నవాడు చేతిలో పదవి ఉంటే మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది.. మన ప్రాంతన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తా.. 10 సంవత్సరాలుగా పేద ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న నూతన కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను జనవరి 26 నుండి మంజూరు చేయబోతున్నాం.. ముంపు గ్రామాల ప్రజలకు 238 కోట్లతో 4696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది...ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా రైతులకు ఇవ్వడం జరుగుతుంది. ఆరోగ్య పరంగా పేదలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.. నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎల్ఓసిలో, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 13కోట్ల వరకు ఇవ్వడం జరిగింది.. రాష్ట్రంలో సుమారు 860 కోట్లు ఇవ్వడం జరిగింది.. గత ప్రభుత్వం ప్రగతి భవన్ లోకి గద్దర్ లాంటి వారిని రానివ్వలేదు.. ప్రజా ప్రభుత్వంలో ప్రగతి భవన్ కంచెలు తీసేసి దానికి జ్యోతిరావు పూలే ప్రజా భవనగా పేరు మార్చం.. ఈ నెల 26 నుండి రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పంపిణీ చేయడం జరుగుతుంది..

## నిజంచెపుతాం క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ రావుల గిరిధర్ రావు



నిజం చెపుతాం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో బంకల రవి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 17(నిజం చెపుతాం)నేడు వనపర్తి జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో రావుల గిరిధర్ రావు ఐపీఎస్ సమక్షంలో నిజం తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్పి. నిజం చెపుతాం తెలుగు దినపత్రిక ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో బంకల రవీందర్ ఆధ్వర్యంలో, వనపర్తి జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయం నందు నిజం క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన జిల్లా ఎస్పీ. ఎస్పీ మాట్లాడుతూ నిజం క్యాలెండర్ చాలా బాగుంది అని ప్రశంసించారు, ఎప్పటికప్పుడు నిజాలు నిర్భయంగా రాయాలి అని నిజం రిపోర్టర్లకు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన నిజం చెబుతాం రిపోర్టర్లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ గంధం నాగరాజు, టైలర్ మన్యం, కేశవులు,శ్రీనివాసులు, శేఖర్,శ్రీను, రాములు,యాదగిరి,మతిన్, కిషన్, బాలపిరు పాల్గొన్నారు.

## ఆర్. ఎమ్. పి డాక్టర్ వారి క్లినిక్ లపై పోలీస్ తనికీలు సరికాదు

**- చిలుక పెంటయ్య మాజీ మండల పరిషత్ అధ్యక్షులు, రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు**

చందుర్తి జనవరి 17(నిజం న్యూస్):చందుర్తి మండలం కేంద్రంలో కిష్టంపేట గ్రామం లో 16 తేదీన సాయంత్రం ఆర్.ఎం.పి. డాక్టర్లపై పోలీసు బృందాలతో వారి నిర్వహిస్తున్న క్లినికులపై తనికులు చేస్తూ వారి క్లినిక్లను సీల్ చేస్తూ ఇబ్బంది పెడుతున్న ఈ ప్రభుత్వం మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. గ్రామాలలో పేద ప్రజలకు ఇంటికెళ్లి తాత్కాలిక ట్రీట్మెంట్ అందిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్లను ఇబ్బంది పెట్టడం సరికాదు . గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇబ్బంది పెట్టలేదు. గతంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ లందరికీ వెయ్యి గంటలు శిక్షణ శిబిరం ఏర్పాటు చేసిన. వైయస్ రాజశేఖర్ రెడ్డి. పేద ప్రజలకు సేవ చేయడంలో ఆర్ఎంపీ డాక్టర్లు గ్రామీణ ప్రాంతంలో పట్టుకొమ్మలాంటివారు అని అన్నారు. ప్రభుత్వం ఆర్ఎంపీ డైరెక్టర్లపై దాడులు



చేయడం బెదిరించడం సరికాదు కావాలనుకుంటే ప్రభుత్వం రాష్ట్ర మెడికల్ డైరెక్టర్ లేదా డిఎంహెచ్ఓ. శిక్షణ శిబిరం ఏర్పాటుచేసి సూచనలు చేస్తూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందేలాగా కృషి చేయాలి కానీ ఇలాంటి దాడులు ఆపాలని ప్రభుత్వాన్ని జిల్లా కలెక్టర్ ని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం అని చిలుక పెంటయ్య మాజీ మండల పరిషత్ అధ్యక్షులు రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

**- జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 17 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ళు నిర్మించుకునేందుకు రూ 5.00 లక్షల ఆర్థిక సహాయం అందించే ఇందిరమ్మ పథకంలో ఏ ఒక్క అర్హత లేని వారికి కాకుండా అర్హత ఉన్న లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేసేందుకు ఈ గ్రామ కమిటీలు, మున్సిపల్ వార్డు కమిటీకి కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి నేడోక ప్రకటనలో తెలిపారు.గ్రామ కమిటీలో చైర్మన్ గా గ్రామ సర్పంచ్ లేదా స్పెషల్ ఆఫీసర్ వ్యవహరిస్తారని, ఇద్దరు మహిళా సంఘాల సభ్యులు, ముగ్గురు గ్రామ ప్రజలు అందులో ఒకరు బి.సి. మరో వ్యక్తి ఎస్సి లేదా ఎస్టి నుండి సభ్యులుగా ఉంటారు. పంచాయతీ సెక్రటరీ కన్వీనర్ గా ఉంటారు.మున్సిపల్ వార్డుల్లో అయితే కౌన్సిలర్ లేదా స్పెషల్ ఆడిసర్ చైర్మన్ గా ఉండి ఇద్దరు మహిళా సంఘాల సభ్యులు, ముగ్గురు వార్డు ప్రజలు అందులో ఒకరు బి.సి. ఇంకొకరు ఎస్సి లేదా ఎస్టి కేటగిరి నుండి సభ్యులు గా



ఉంటారు. వార్డు ఆఫీసర్ కన్వీనర్ గా ఉండే ఈ కమిటీలను అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల నుండి ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్ల నుండి జాబితా తెప్పించుకొని జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదంతో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులకు కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.గ్రామ కమిటీలు అర్హులైన లబ్ధిదారులతో జాబితాను తీర్మానం చేసి ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లకు పంపించాల్సి ఉంటుంది.ఈ కమిటీలు జనవరి 21 నుండి 24 వరకు అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల తుది జాబితా రూపొందిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఎస్టీ కార్పొరేషన్ పెండింగ్ నిధులను విడుదల చేయాలి



**- ఐటీడీఏ పీవో కి మెమోరండం ఇవ్వడం జరిగింది.**
**- లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ నాయక్.**

స్టేట్ బ్యూరో, జనవరి 17, (నిజం న్యూస్)గత 2017 నుండి 2021 వరకు పెండింగ్ లో ఉన్న ఎస్టీ కార్పొరేషన్ నిధులను విడుదల చేయాలని ఐటిడిఏ పిఓ క్యాంపు కార్యాలయంలో మెమోరండం ఇవ్వడం జరిగిందనీ లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా అజ్మీర వెంకట్ మాట్లాడుతూ. ఈ ఎస్ ఎస్ స్కీమ్ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన యూనిట్ సబ్సిడీని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గిరిజన నిరుద్యోగులు స్వయం ఉపాధి కొరకు కుటుంబ పోషణకై ప్రభుత్వం వారు అర్హులైన పేదవారికి ఉపాధి కొరకు ఎస్టీ కార్పొరేషన్ ద్వారా ఈ ఎస్ ఎస్ స్కీం లబ్ధిదారులను గుర్తించి గతంలో బ్యాంకు లింకు ద్వారా యూనిట్లను మంజూరు చేసినారు. బ్యాంకు వారు సబ్సిడీ అమౌంట్ ను తీసివేసి బ్యాంక్ లోనించు అమౌంటును ఫిక్స్డ్ డిపాజిట్ చేయించి నన్ ఆపరేటింగ్ అకౌంట్ లోన్ అకౌంట్ నెంబర్ ను జనరేట్ చేసినారు లబ్ధిదారులు అందరికీ శాంక్షన్ అయినా సబ్సిడీ అమౌంట్ ట్రై కార్ వారు చెక్కును రాసి ఫైనాన్స్ నందు పంపినారు. ఆ చెక్కులు ఇప్పటివరకు క్లియర్ కాకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. కావున తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు లావుడియా శ్రీను నాయక్ , భాస్కర్ నాయక్, సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ సమీక్ష సమావేశం

బయ్యారం:జనవరి.17.(నిజం చెపుతాం)ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నీటిపారుదల శాఖ స్టేట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు కి బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మూల మధుకర్ రెడ్డి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం ఈ ప్రాంతంలో నివసించే ప్రజలంతా వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తుంటారు. బయ్యారం ప్రాంతానికి ప్రధాన నీటి వనరులైన బయ్యారం పెద్ద చెరువు ద్వారా మండలంలో 15 వేల ఎకరాలు సాగు అవుతుందని, రెవెన్యూ రికార్డ్ ప్రకారం 7200 ఎకరాలు బయ్యారం చెరువు అలుగు ద్వారా గార్ల మండలం సాగు అవుతున్నదని బయ్యారం చెరువు మొత్తం కూడా వర్షం నీటితో నిండుతున్నదని, ఒక్క పంట కూడా పండే పరిస్థితి లేదని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే పాకాల చెరువు నుండి లిఫ్ట్ ద్వారా పుట్టాల భూపతి వద్ద పెద్ద వాగుకి 15 కి.మీ లిఫ్ట్ చేస్తే నేరుగా పంది పంపుల వాగు ద్వారా బయ్యారం పెద్ద చెరువు లోకి నీరు చేరుతుందని దీన్ని అతి తక్కువ ఖర్చుతో పూర్తి చేయవచ్చని తెలిపారు. బయ్యారం చెరువు అలుగుని మూడు ఫీట్లు ఎత్తు పెంచి లోపల ఉన్న పూడిక సుమారు రెండు మీటర్లు తీసి లింగగిరి వద్ద లిఫ్ట్ నిర్మాణం చేసి తులారం ప్రాజెక్ట్ కు నీటిని తరలించవచ్చని అంతేకాకుండా పందిపంపుల వాగు పైన అనేకమైన చెక్ డ్యామ్ నిర్మాణాలు చేసి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండబడిన అన్నీ చెరువు కుంటలను నింపినట్లయితే మండలం లోని 100 గ్రామాల రైతులకు సంబందించిన భూములు రెండు పంటలు పండించవచ్చని అన్నారు. అలాగే మహబూబాబాద్ మండలం లో కంబాలపల్లి చెరువు ద్వార బయ్యారం మండలంలో గౌరారం గ్రామంలో 1964 ఆనకట్టను నిర్మించినారని ఆ ఆయకట్టులో కంబాలపల్లి చెరువు అలుగు



నీరు మరియు తులారం ప్రాజెక్ట్ అలుగు నీటితో నిండి దీని ద్వారా ఉప్పలపాడు గ్రామపంచాయతి లోని సుమారు వెయ్యి ఎకరాలు సాగు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా గతంలో నెలంచ వాగు పైన చెక్ డ్యామ్ ను నిర్మించి ఆ నీటిని కాలువ ద్వారా కంబాలపల్లి చెరువుకు మళ్లించారని ఆ నీరు కేవలం 10 శాతం మాత్రమే కంబాలపల్లి చేరువులోకి వస్తున్నదని మిగిలిన 90 శాతం నీరు గోవిందాపురం చెరువు నిండి పాఖాల వాగులో వృదాగా పోతుందని కాబట్టి నెలంచ వాగు నీటిని పూర్తి స్థాయిలో కంబాలపల్లి చేరువుకి మళ్లీస్తే కంబాలపల్లి చెరువు మరియు తులారం ప్రాజెక్ట్ అనుసందానం చేసినట్లయితే గౌరారం, బాలాజీ పేట ఉప్పలపాడు వెంకట్రాంపురం గ్రామపంచాయితి రైతులకు రెండు పంటలు పండే అవకాశం ఉన్నదని తెలియజేశారు. దాంతో పాటు తులారం ప్రాజెక్ట్ ఎత్తు కూడా సుమారు 3 మీటర్లు పెంచి తూములు నిర్మించాలని, గతంలో మహబూబాబాద్ మండలం లోని పాత రెడ్యాల వద్ద పాకాల వాగు పైన గతంలో చెక్ డ్యామ్ నిర్మించి కాలువ ద్వారా గడ్డిగూడెం, జమాండ్లపల్లి భూములకు నీరిస్తూ బయ్యారం మండలంలోని రామలింగప్పా, కుమ్మరికుంట చెరువుకు నీరు వచ్చే విధంగా కాలువ నిర్మాణం జరిగింది కాని కాలువలు సరిగ్గా లేక రామలింగప్పా చెరువుకు నీరు అందక గొల్లగూడెం, నాగారంతండా, నర్సతండా, మాన్యతండా రైతులు ప్రతి సంవత్సరం నష్ట పోతున్నారని కావున ఈ కాలువకు రెండు వైపులా గైడ్ వాల్ మరియు కల్వర్ట్ నిర్మించాలని కోరారు. పై విషయాలపై నీటిపారుదల శాఖ స్టేట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు గారు, ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు సానుకూలంగా స్పందించారు అతి త్వరలో ఉన్నతధికారులతో పరిశీలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి, రాసమల్ల నాగేశ్వరరావు,మందాటి శ్రీను,కేస నీరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటితరం పాలకులకు రాయల చరిత్ర ఆదర్శనీయం




**- విద్య, సాహిత్యం, కళలుతో పాటు పరిపాలన దక్షుడుగా పేరు ప్రతిష్టలు**
**- ఈఎన్ సి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా రాయల 554 వ జయంతి వేడుకలు**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (విశాఖపట్నం): విజయనగర సామ్రాజ్య చక్రవర్తిగా , ఆంధ్రుల బోజ్యుడిగా పేరుగాంచిన శ్రీకృష్ణదేవరాయలు సాహితీ సమరాంగన సార్వభౌమునిగా చరిత్రలో నిలిచిపోయారని ఈస్టన్ నేవల్ కమాండ్ కెటిబి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు , అధ్యక్షులు బత్తుల చిరంజీవిలు కొనియాడారు. విశాఖ ఎన్ఏడి కాకానినగర్ లోని అసోసియేషన్ భవనంలో శుక్రవారం శ్రీకృష్ణ దేవరాయల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీ కృష్ణ దేవరాయుల చిత్రపటానికి వీరంతా పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ రాయల హయాంలో వజ్ర వైడూర్యాలను రాసులుగా పోసి విక్రయించారన్న ఘనత ఆయనకే సొంతమన్నారు. ఇక విద్య, కళలు, ఇలా ప్రతి ఒక్క రంగాన్ని రాయులు తనదైన శైలిలో శాశ్వతంగా నిలిపారన్నారు.అంతేకాకుండా సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామి, తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాలతో పాటు అనేక దేవాలయాలకు తన తల్లిదండ్రులు, భార్య, కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ఎన్నో వజ్రాలు, వైడూర్యాలు, పచ్చల పతకాలు అందజేశారన్నారు. రాయల పరిపాలన నేటికి చరిత్రలో శాశ్వతంగా నిలిచి ఉందన్నారు. నేటి తరం పాలకులకు రాయల చరిత్ర ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి విజనగరి భాస్కరరావు, కార్య వర్గ సభ్యులు బి ఎస్ నాయుడు, ఎస్. రమణ, సూర్య ప్రకాష్, కె. భాస్కర్ ప్రసాద్, జగదీశ్ గూడం కిరణ్ కుమార్, ఇతర అధికారులు, ఉదగులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను విజయవంతం చెయ్యండి

**- ఈనెల 19వ. తేదీన భారీ ర్యాలీ, సభ**
**- రాష్ట్రవ్యాప్తంగా మానుకోటకు తరలి రానున్న ఉద్యమకారులు.**
**- హాజరుకానున్న మానుకోట జిల్లా ఎంపీ, ఎమ్మెల్యే.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి. జనవరి 17, (నిజం న్యూస్)ఈనెల 19వ. తేదీన జరిగే 'తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం యాత్ర"ను విజయవంతం చెయ్యాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పార్లమెంట్ కన్వీనర్ దరంసోత్ నారాయణ్ సింగ్ పిలుపునిచ్చారు.రాష్ట్ర నాయకులు ఇచ్చిన పిలుపుమేరకు ఉద్యమకారుల హక్కుల సాధనలో భాగంగా మానుకోటలో భారీ ర్యాలీ సభ నిర్వహిస్తున్నట్లు నారాయణ్ సింగ్ తెలిపారు. ఈసందర్భంగా స్థానిక అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం నారాయణ్ సింగ్ మాట్లాడుతూ,విద్యార్థులు మేధావుల బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గత బిఅరెస్ సర్కార్ ఉద్యమ ద్రోహులను అందలమెక్కించి ఉద్యమకారులను పాతాళానికి నెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఉద్యమకారులను గుర్తించి గౌరవించిందన్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రతి ఉద్యమకారునికి 250గజాల ఇంటి జాగాతో పాటు ప్రభుత్వ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డిదన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా ఉద్యమకారులకు న్యాయం చేసిన పార్టీగా చరిత్రపుటల్లో కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందన్నారు. ఈ జూన్ రెండు నాటికి ప్రభుత్వ హామీని నిలబెట్టుకుంటుందని ఆకాంక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో ఉద్యమరులు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ప్రభుత్వ హామీలను త్వరగా అమలు పరచాలని విజ్ఞప్తి చేశారు.ఇంకా ఈకార్యక్రమంలో సంఘ



గౌరవాధ్యక్షులు తెలంగాణ ఉద్యమనాయకులు శంతన్ రామరాజు, గుగులోత్ రాములు నాయక్, సోమారపు వీరస్వామి, గుంజె హన్మంతు, భూక్య రమేష్, బొర్రోజు లింగన్న, భూక్య రాము నాయక్, సిరిపురం వీరు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల19న కార్మిక ,కర్షక ఐక్యత దినోత్సవం జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**- రైతు, సీఐటీయూ, వ్యకాస సంఘాల నేతలు.**
**- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 17, (నిజం న్యూస్)జనవరి19న కార్మిక, కర్షక ఐక్యతా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్ కోరారు. శుక్రవారం జిల్లా ఆఫీసులో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఉమ్మడి సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 44 సంవత్సరాల క్రితం కార్మికులు, కర్షకులు, శ్రామికులు తమ హక్కుల సాధన కోసం జనవరి 19న నిర్వహించిన ప్రదర్శనపై పోలీసులు విచక్షణా రహితంగా జరిపిన కాల్పుల్లో 10 మంది నేతలు ప్రాణాలు కోల్పోయారని వివరించారు. ఆనాటి పోరాట దినాన్ని ప్రతి సంవత్సరం కార్మిక, కర్షక ఐక్యతా దినోత్సవంగా పాటిస్తున్నామని అందులో భాగంగా ఈ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జనవరి 19న జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం లేబర్ కోడులు తెచ్చి శ్రమదోపిడికి పాల్పడుతుందని, రైతులకు గిట్టుబాటు ధరలు చెల్లించకుండా రైతాంగాన్ని మోసగించిందని, ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచి బడ్జెట్ లో నిధులు తగ్గించారని విమర్శించారు. రానున్న కాలంలో మరిన్ని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో



ఆయా సంఘాల జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, గొడిశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అధిక లోడ్ వాహనాల్లో ప్రయాణాలు వద్దు



పార్వతీపురం, జనవరి 17(నిజం చెపుతాం ప్రతినిధి) : అధిక లోడ్ వాహనాల్లో ప్రయాణాలు వద్దని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం శశి కుమార్ విజ్ఞప్తి చేశారు. జాతీయ భద్రతా మాడోత్సవాలు లో భాగంగా సంక్రాంతికి సొంత ఊర్లకు విచ్చేసిన ప్రజల తిరుగు ప్రయాణంలో ఉన్నవారికి శుక్రవారం పార్వతీపురం రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గమ్య స్థానాలను తొందరగా చేరుకోవాలనే ఉద్దేశంతో అధిక ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, మ్యాక్సీ క్యాబ్ లు, ఇతర వాహనాలలో ప్రయాణించరాదని కోరారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపరాదని ఆయన అన్నారు. ఇద్దరు కంటే ఎక్కువ మందితో ద్విచక్ర వాహనం నడపరారని ఆయన పేర్కొన్నారు. వాహనాలను అధిక వేగంతో నడుపరాదని అధికారులు సూచించారు. కుటుంబ భద్రత గుర్తు పెట్టుకోవాలని ఆయన చెప్పారు. రహదారి సురక్షిత నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. ప్రతి క్షణం జాగరూకతతో ఉండాలని, ప్రాణాలు అమూల్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సి పి ఆర్ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించిన మెడికల్ ఆఫీసర్ మండల ప్రత్యుష...

గూడూరు మండల రిపోర్టర్ నిజం న్యూస్ జనవరి 17సి పి ఆర్ పై అవగాహనా కార్యక్రమాన్ని గంగారాం మండలం వెలుబెల్లి, చెరువు ముందు తండా లో నిర్వహించిన మెడికల్ ఆఫీసర్ మండల ప్రత్యుష ఆమె మాట్లాడుతు ప్రతి ఒక్కరూ సీపీఆర్(కార్డియోపల్మోనరీ రిసస్సిటేషన్)పై అవగాహన కలిగి ఉండాలని,గుండెపోటుకు గురైన వ్యక్తికి సత్వరమే సీపీఆర్ అందిస్తే వారి ప్రాణాలు కాపాడవచ్చని సూచించారు.గుండెపోటు గాని శ్వాస తీసుకోలేని వ్యక్తుల ప్రాణాలు కాపాడేందుకు సీపీఆర్పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో సీపీఆర్ ప్రక్రియను కొనసాగించక పోతే మూడు నుంచి నాలుగు నిమిషాలు తర్వాత ఆక్సిజన్ లేకపోవడంతో మనిషి బ్రెయిన్ డెడ్ అయ్యే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ముందుగా హృదయ సంబంధమైన సమస్య వచ్చినప్పుడు ముందుగా 108 కి కాల్ చేసి ఆ వ్యక్తికి నిమిషానికి 100 సార్లు సిపిఆర్ చేయాలని నుదుటి భాగాన్ని చేత్తో పట్టుకొని 30 సార్లు నోట్లో ఊదడం ద్వారా ఆక్సిజన్ అందించవచ్చని దాంతో కొన్ని నిమిషాల పాటు ఆ వ్యక్తిని కాపాడవచ్చని చెప్పారు.ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికి పని ఒత్తిడి ఎక్కువైందని నెగటివ్ దృక్పదాన్ని వీడి పాజిటివ్ దృక్పథాన్ని అలవర్చుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతో ఒత్తిడిని జయించవచ్చని పేర్కొన్నారు.ఇటీవలి కాలంలో హడావుడిగా భోజనం చేసేటప్పుడు గొంతులో ముద్ద ఇరుక్కోవటం గాని,ఇతర పదార్థాలు ఇరుక్కోవడంతో వ్యక్తి ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని,అలాంటి సందర్భంలో ఉదర భాగంలో ప్రెస్ చేయడం ద్వారా ఆ వ్యక్తి ప్రాణాలను కాపాడొచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి తెరిస్సా, 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రవి, పైలట్ ఫక్రుద్దీన్, ఏ ఎన్ ఎం శివరాణి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీ రాములు, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 20 నుంచి 22 వరకు ఉరుష్ గందోత్సవం...



కాకినాడ జిల్లా పెద్దాపురం నిజం బ్యూరో( రామరాజు) జనవరి 17:పాత పెద్దాపురంలో ఉరుసు గంధోత్సవం జనవరి20 నుంచి 22 వరకు ఘనంగా నిర్వహిస్తామని దర్గా కమిటీ అధ్యక్షులు ఎండీ లాయక్ ఆలీ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జనవరి 20న ముస్లీం అంజుమన్ వ్యవస్థాపకుడు ఎం. ఏ సత్తార్ ఇంటి నుంచి గంధం ఊరేగింపుగా బయలుదేరి దర్గాకు చేరుకుంటుంది. రాత్రి 7 గంటలకు హైదరాబాదు వారిచే ప్రత్యేకంగా తయారు చేసిన పచ్చటి వస్త్రాన్ని అలంకరించి ఖురాన్ పఠనంతో గంధాన్ని పూస్తారని తెలిపారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 17 :- ..రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల 554 వ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ 20 సంవత్సరాల వయసులో విజయనగర సామ్రాజ్య సింహాసనాన్ని అధిష్టించిన శ్రీకృష్ణదేవరాయలు ఆ రాజ్యాన్ని అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లారని అన్నారు. ఆంధ్ర బోజుడుగా కీర్తింపబడిన కృష్ణదేవరాయలు గొప్ప రాజ్యనీతిజ్ఞుడు, భుజబల సంపన్నుడు, ఆర్థికవేత్త, కవి పోషకుడు, మతసహనం కలవాడని అన్నారు. వైష్ణవుడైనా పరమత సహనాన్ని చూపారని అన్నారు. తెలుగు, కన్నడ ప్రజలు భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలో కృష్ణదేవరాయులు ఒకరిగా అభిమానిస్తారని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జనరిక్ ముందులను వినియోగించుకోవాలి



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 17 :- ..పేద ప్రజల వైద్య ఖర్చులు తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనరిక్ మందులను సద్వినియోగం చేసుకోవాలని ఫార్మసిస్ట్ శ్రీవాణి పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. రోగి ఆర్థికంగా నష్టపడి అప్పుల పాలు అవుతున్న దుస్థితి నుంచి కాపాడడానికి ప్రభుత్వం జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేసిందని అన్నారు. కంపెనీ నుంచి నేరుగా జనరిక్ దుకాణాలకు మందులు చేరడంతో ఎలాంటి పన్నులు, కమిషన్లు లేకపోవడంతో తక్కువ ధరలకు అందిస్తున్నారని అన్నారు. జనరిక్ మందుల దుకాణాలలో అమ్మేవి, ప్రైవేట్ దుకాణాలలో లభించేవి ఒకటే నాణ్యత కలవని శ్రీవాణి తెలిపారు. అనంతరం బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఎస్. శ్రీ నగేష్, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు పదోన్నతులు..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 17 :- .జిల్లా ప్రజా పరిషత్ గౌరవ ఛైర్ పర్సన్ శ్రీ విప్పర్తి వేణుగోపాలరావు , జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు మరియు ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ జి.ఎస్. రామ్ గోపాల్ వారి చేతుల మీదుగా జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేయుచున్న ఏడుగురు (07) సీనియర్ అసిస్టెంట్లకు పరిపాలనాధికారులుగా పదోన్నతి కల్పిస్తూ నియామకపు ఉత్తర్వులు అందజేసియున్నారు. మండల పరిషత్ పరిపాలనాధికారులుగా పదోన్నతి పొందిన ఉద్యోగులకు గౌరవ జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు మరియు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు మరియు ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి జి.ఎస్. రామ్ గోపాల్ వారు శుభాకాంక్షలు తెలియజేసారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న అన్ని పరిపాలనాధికారుల ఖాళీలను భర్తీ చేసినట్లుగా ముఖ్య కార్యనిర్వహణాధికారి వారు తెలియజేసారు. పదోన్నతి పొందిన పరిపాలనాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ మండల పరిషత్ స్థాయిలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమములలో భాగస్వాములై చురుకైన పాత్ర వహించి ఆయా మండల పరిషత్ ల అభివృద్ధికి పాటుపడాలని గౌరవ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీ విప్పర్తి వేణుగోపాలరావు కోరారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 17:-..ఈ నెల 26న కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్లో జరగనున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్టమైన విస్తృత ఏర్పాట్లు చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ సన్నాహక ఏర్పాట్లపై జిల్లా అధికారులతో ఆయన జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ ఉదయం 9గంటలకు కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్లో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొననున్న దృష్ట్యా పటిష్టమైన బందోబస్తుతో పాటు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలకు హాజరయ్యే ప్రముఖులతో పాటు ప్రతి ఒక్కరికీ తగిన సీటింగ్ ఏర్పాట్లు, ఇతర అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ పేరేడ్ ప్రాంగణంలో తగిన త్రాగునీటి వసతి, పారిశుధ్య నిర్వహణ, భారీ కేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. వివిధ శాఖల వారీగాచేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ముందు డీఆర్వో జె వెంకటరావు వివిధ శాఖల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివరించారు. వాటిలో ముఖ్యంగా పోలీస్ శాఖ తరపున పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లోపల వెలుపల చేపట్టవలసిన బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి ఏర్పాట్లపై సూచనలు జారీ చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ముఖ్య అతిథి వారి గణతంత్ర దినోత్సవ సందేశం తయారీ, ప్రచురణతో పాటు సరిపడిన ప్రతులు సిద్ధం చేసి అందరికీ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పటిష్టమైన పబ్లిక్ అడ్రస్ సిస్టం, మీడియా లైవ్ కవరేజ్ నిమిత్తం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వివిధ శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రధాన వేదిక అలంకరణ ఇతర ఏర్పాట్లు సహా స్టేడియంలో ఇతర వసతులపై తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్, కాకినాడ రూరల్ తహశీల్దార్లను ఆదేశించారు. వివిధ శాఖలవారీగా చేయాల్సిన ఏర్పాట్లపై సకాలంలో తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు ఈ సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద భాదితులను పరామర్శించిన కాకినాడ రురల్ ఎమ్మెల్యే శ్రీ పంతం నానాజీ ...

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వొమ్మంగి నిజం బ్యూరో( రామరాజు) జనవరి 17:- కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గోపాల చెరువు వద్ద టెంపో ట్రావెల్ కాలువలో అదుపుతప్పి బోల్తా కొట్టడం వల్ల సుమారు 28 మందికి తీవ్రగాయలయ్యాయి. మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడ నందు చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కాకినాడ రురల్ ఎమ్మెల్యే శ్రీ పంతం నానాజీ పరామర్శించడం జరిగింది . ఈ ప్రమాదానికి గురి అయిన వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ ఈ సంఘటన ఎంతో భాదాకరమైనది అని సుమారు 28 మంది క్షతగాత్రులలో 8 మందికి తీవ్ర గాయాలు కాగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది అని, మిగిలిన వాళ్ళకి ఎముకలు విరగటం జరిగింది అని వైద్యులు తెలిపారు . అతి పెద్ద అత్యవసర విభాగం మరియు అత్యంత అనుభవం కలిగిన వైద్యులు 24/7 మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడ నందు అందుబాటులో ఉండటం వల్ల ఈ అత్యవసర పరిస్థితిని అతి తక్కువ సమయంలో క్షతగాత్రులు అందరికీ చికిత్స ను అందించడం లో బృందం గా విజయవంతం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. డా జయ ప్రకాష్ , డా అరుణ్ కుమార్, డా జగదీశ్వరరావు, డా కళ్యాణ్ రవితేజ, డా ఉప్పల సుబ్బారావు, డా రాజా అమరేంద్ర తో కూడిన వైద్య బృందం మరియు హాస్పిటల్ సిబ్బంది తో కూడిన బృందం



ప్రమాదానికి గురి అయిన వారికి చికిత్స అందించడంలో భాగస్వాములై విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు అని తెలిపారు.

# విఆర్వో కృష్ణను సస్పెండ్ చేయాలి...

## - దేవాలయ భూమిని తిరిగి అప్పగించాలి

ఆదోని జనవరి 17 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ )పట్టణంలో కోట అశ్వత్ నగర్ లో వెలసిన రామలింగేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన భూమికి విఆర్వో కృష్ణ తన తల్లిపేరు మీద పట్టా సృష్టించుకొని అక్రమించు కున్నాడని విరాట్ హిందుస్తాన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామంజినేయులు ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్దిరోజుల క్రితం దేవాలయ భూములు సర్వే నిమిత్తం దేవాదాయ శాఖ అధికారి రావడం జరిగిందని ఆ సమయంలో వీఆర్వో కృష్ణ అక్కడికి చేరుకుని ఆ భూముల వెనక రాజకీయ శక్తులు ఉన్నాయని అధికారిని బెదిరించి భూమి జోలికి వస్తే నీకు కటకటాలు తప్పవని హెచ్చరించడం జరిగిందని తెలిపారు అందులో భాగంగా తాము నిజా నిజాలు తెలుసుకోవడానికి రెవెన్యూ కార్యాలయంలో డాక్యుమెంట్లను పరిశీలించడం జరిగిందని ఆ సమయంలో వీఆర్వో కృష్ణ అక్రమంగా పట్టా



పొందినట్లు తెలుసుకున్నామని అందులో భాగంగానే శుక్రవారం సబ్ కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు కాబట్టి ఉన్నతాధికారులు వెంటనే అవినీతికి పాల్పడిన వీఆర్వో ను సస్పెండ్ చేసి దేవాలయ భూమిని అక్రమించుకున్న పట్టాలను రద్దుచేసి దేవాలయ భూమిని కాపాడాలని చేయాలని డిమాండ్ చేశారు

# కోదాడలో గ్యాస్ సిలిండర్ దొంగ అరెస్ట్



- 39 సిలిండర్లు దొంగలించిన దొంగ
- 23 మందికి అమ్మిన వైనంలి
- రికవరీ చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన కోదాడ టౌన్ సీఐ రాము
- అభినందించిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

కోదాడ రూరల్ న్యూస్, జనవరి 17( నిజం చెపుతాం )రెండు ద్విచక్ర వాహనాలను దొంగలించి,అదే ద్విచక్ర వాహనాలపై 39 సిలిండర్లను దొంగలించిన దొంగను కోదాడ టౌన్ పోలీసులు గురువారం పట్టుకున్నారు.శుక్రవారం కోదాడ టౌన్ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి తన సిబ్బందితో వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో ఒక యూనికాన్ వాహనంపై గ్యాస్ సిలిండర్ ను వేసుకొని వెళ్తున్న వ్యక్తి పోలీసులను చూసి దారి మళ్లించడంతో వారి వెంట వెంబడించి పోలీసులు పట్టుకోవడం జరిగిందని, దాంతో అతను నుండి పూర్తి వివరాలు తెలుసుకొని 23 మంది నుండి గ్యాస్ సిలిండర్ రికవరీ చేయడం జరిగిందని తెలిపారు.అతని పేరు మామిడి శ్రీకాంత్ అని,అతని మీద మొత్తం7 కేసులు నమోదు అయ్యి ఉన్నాయని,కాగా అతనిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.ఈ దొంగను అరెస్టు చేయడంలో చాకచక్యంగా ప్రదర్శించిన కోదాడ పట్టణ సిఐ రాము,ఎస్సై రంజిత్ రెడ్డి, సైదులు, క్రైమ్ టీం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ సతీష్ నాయుడు లను డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అభినందించి రివార్డ్ అందించారు.

# సరదాల సంక్రాంతి ముగిసింది- పల్లె మళ్లీ బోసిపోయింది

## - బరువెక్కిన హృదయాలతో బాధ్యతలు కోసం పరుగులు



నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 17తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం ఈఉరుకుల పరుగుల జీవితాల్లో అయినవారితో సరదాగా గడపాలంటే సమయందొరకనికాలంలో ఒక్క సంక్రాంతి మాత్రమే ఎక్కడెక్కడో సుదూర ప్రాంతాలలో ఉన్నవారినందరినీ ఒక్కటి చేస్తుంది బంధువుల ఆప్యాయపలకరింపులు అవ్వ, అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యల గారాబాలు , అన్నాచెల్లెళ్ళ,అన్నదమ్ముల అనురాగాలు, బావమరదళ్ల చిలిపి ఆనందాలు,అమ్మ చేతి పిండి వంటలు నాన్నతో కలిసి కుటుంబ సమేతంగా చూసిన సినిమాలు, చిన్నపిల్లల కేరింతలు,భోగి మంటలు , జాతర్లు, కోడిపందాలు, హరిదాసులు, పతంగులు,గంగిరెద్దులనృత్యాలు, ఒకటేమిటి అనేక సరదాలను తెచ్చిన సంక్రాంతి ఇలా వచ్చి అలా వెళ్ళిపోయింది ఈ నాలుగు రోజులు కళకళలాడిన పల్లె మళ్లీ బోసిపోయింది వెళ్లే వాళ్ళు వెళ్లలేక పంపేవాళ్ళు పంపలేక ఊరు విడిచి పట్నం పోతున్న బిడ్డలను చూసి ఊరు డిలా పడింది మురిపించి వెళ్లిపోయిన పండగ మిగిల్చిన జ్ఞాపకాలను తలుచుకుంటూ మళ్లీ సంక్రాంతి కోసం ఎదురుచూస్తూ బరువెక్కిన హృదయాలతో బాధ్యతల కోసం ఎక్కడవారుక్కడికి చేరుకుంటున్నారు

# జిల్లా పోలీస్ ఆర్మడ్ రిజర్వుడు గ్రౌండ్ నందు దేహదారుడియ పరీక్షలు నిర్వహణ...



## - జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్..

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా): కాకినాడ జిల్లా పోలీస్ ఆర్మడ్ రిజర్వ్డ్ గ్రౌండ్ నందు 12వ రోజు ప్రారంభం అయిన పోలీస్ కానిస్టేబుల్ పురుష అభ్యర్థుల దేహధారుడ్య పరీక్షలు. శుక్రవారం తెల్లవారు ఝాము నుండి కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ (ఐపిఎస్) ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ (ఏపిఎస్ఎల్ పిఆర్బి) యొక్క నియమ నిబంధనలకు అనుగుణంగా, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పారదర్శకంగా దేహధారుడ్య పరీక్షల నిర్వహణ జరుగుతుందని ఆయన తెలిపారు.



## మైనారిటీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం -ప్రిన్సిపల్ రెహానా




హుజూర్ నగర్ జనవరి 16 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ బాలికల మైనారిటీ గురుకులంలో ఐదవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రెహానా తెలిపారు.తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ మైనార్టీ పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ల కోసం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ ప్రక్రియ జనవరి 18 వ తేదీన ప్రారంభమవుతుందని తెలిపారు.ఆన్ లైన్ అప్లికేషన్ నమోదుకు ఫిబ్రవరి 28 చివరి తేదీ అని పేర్కొన్నారు.అర్హత గల విద్యార్థులు తమ దరఖాస్తులను వెబ్‌సైట్ఫు డబల్యూ డబల్యూ డబల్యూ టిఎమ్ఆర్ఇ ఐఎస్ తెలంగాణ సిజిజి గవర్నమెంట్ ఇన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు పాఠశాల సెల్ నెంబర్ 7995057973సంప్రదించాలని తెలిపారు.

## కాటమయ్య అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**

తుంగతుర్తి, జనవరి 17 నిజం చెపుతాంతెలంగాణ రాష్ట్రంలో గీత కార్మికులకు రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేయుతనందిస్తూ కాటమయ్య కవచం కీట్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందని కాటమయ్య అనుగ్రహముతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య స్వామి పండగ వైభవంగా జరిగింది. ఈ పండుగకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ ఎంపిటిసి రేగటి రవి, ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మందుల సామెల్ , మడ్డి కృష్ణమూర్తి ఆహ్వాన మేరకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు పిసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరై నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలకు గౌడ కులస్తులకు కాటమయ్య పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిరుమలగిరి మండల కేంద్రం లో ఎంపీడీవో కార్యాలయంలో నాగారం మరియు తిరుమలగిరి కి సంబంధించిన షాదీ ముబారక్ మరియు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీకి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే విచ్చేసి 71మంది కి 7,108,236 రూపాయల చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనను ప్రజలంతా దీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఉప్పునూతల జయ చందర్ రెడ్డి, ఉప్పుల రాంబాబు యాదవ్, గంగరాజు యాదవ్, నాయకులు నల్లు రామచంద్రారెడ్డి, పాల్వాయి నగేష్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,



దాసరి శ్రీను, పొన్నాల సృజన్,రేగటి వెంకటేష్, కలకోట్ల మల్లేష్,భాష బోయిన వెంకన్న, స్వర్గం నరసయ్య, రుద్ర రామచంద్రు ,ముత్యాల వెంకన్న రాముల యాదవ్ ఆకారపు ముత్తిలింగం, ఎల్లయ్య సైదులు తదితర నాయకులు పాల్గొన్నారు

## రాజకీయాలకతీతంగా లయన్స్ విశిష్ట సేవలు



**- లయన్స్ క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె.వి.ప్రసాద్ అన్నారు.**

నేరేడుచర్ల జనవరి, 17( నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్లలో లైన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల , సూర్యాపేట లైన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించిన. అనంతరం మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వంద సంవత్సరాలుగా ప్రపంచంలోని అన్ని దేశాలలో విశిష్ట సేవలు అందిస్తుందని అన్నారు. సేవా భావంతో తమ సమయాన్ని, ధనాన్ని వెచ్చించి పేదలకు సేవ చేస్తున్న లయన్స్ సభ్యులందరూ అభినందనీయులు అన్నారు. నేరేడుచర్ల లైన్స్ క్లబ్ చిన్న పట్టణంలో ఉన్న సేవలలో మాత్రం ముందుందన్నారు. ప్రజలందరికీ కంటి చూపు అందించే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా సేవలు అందిస్తోందని అందులో భాగంగానే మిర్యాలగూడ, సూర్యాపేట పట్టణంలో సొంత భవనాలతో వేలాదిమందికి కంటి వైద్య సేవలు అందిస్తుందని, అర్హతలను బట్టి పూర్తి ఉచిత ఆపరేషన్లు చేస్తున్నారని పేదలందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్, ఐ హాస్పిటల్ సూర్యాపేట వైస్ చైర్మన్ వుడి పూరి వెంకటేశ్వరరావు, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, ఐ హాస్పిటల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్ ,కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి యూసుఫ్, పూర్వాధ్యక్షులు కొణతం సీతారాంరెడ్డి, పో రెడ్డి శ్రీరామ్ రెడ్డి, సుంకర క్రాంతి కుమార్, కంది బండ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యులు రాచకొండ శ్రీనివాస్, వల్లం చెట్ల రమేష్ బాబు, దేవులపల్లి శంకరాచారి, సైదా నాయక్, విశ్వనాథం, వెంకటరెడ్డి, కోటేశ్వరరావు , కర్రీ సూర్యనారాయణ రెడ్డి, ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి , ఉప్పల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో గోమాత పూజకార్యక్రమం

హుజూర్ నగర్ జనవరి 17 నిజం చెపుతాం న్యూస్ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో ప్రతి శుక్రవారం గోపూజ కార్యక్రమం జరుగును,శుక్రవారం సందర్భంగాలి ఉదయం 10 గంటలకు గోపూజ కార్యక్రమం జరిగినదిగోపూజకు సహకరించిన భక్తులు:-లి కేసరి దేవేంద్ర చారి ధర్మపత్ని కరుణ దంపతులు, గడ్డి కొప్పుల మధుసూదన్ రెడ్డి ధర్మపత్ని సునీత దంపతులు, ప్రతి శుక్రవారం ఒక డజను అరటి పండ్లు నాగం శ్రీనివాసరావు ధర్మపత్ని రమణ దంపతులు (ఎన్ఎస్ఆర్ ఫ్రూట్స్ హుజూర్నగర్ వాస్తవ్యులు సమర్పిస్తున్నారుఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, మధుసూదనా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు యరగాని పూర్ణ, పిల్లల మర్రి వెంకటరమణ, మాడుగుల కనకయ్య, ఉమా మల్లిక, పద్మ. రజిని, సక్కుబాయమ్మ, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



## జర్నలిస్టు ల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం


**- సూర్యాపేట జిల్లా కేంద్రంలో పక్కా జర్నలిస్టు భవన్ ఏర్పాటు చేయాలి**

**- టిఎస్ జెఎ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి దీక్షకు మద్దతు ఇచ్చి మాట్లాడిన పలువురు సీనియర్ పాత్రికేయులు**

సూర్యాపేట జనవరి 17 నిజం చెపుతాం న్యూస్.జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు తమ ఉద్యమాలను విడతలవారిగా కొనసాగిస్తామని పోరాటాల పురిటిగడ్డ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టు భవనం ఏర్పాటు ప్రక్రియ వెంటనే చేపట్టాలని, సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టు లు తెలిపారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్ లో నిర్వహించిన శాంతిదీక్ష కార్యక్రమానికి మద్దతును ఇచ్చి సంఘీభావం ప్రకటించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు లో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించిన సంగతి పాలకులు మరచిపోవద్దని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టు లను విస్మరించి పాలకులు మాత్రం లబ్ది పొందుతున్నారని అన్నారు. జర్నలిస్టు లకు కనీస వేతనాలు, కొత్త వారికి అక్రిడేషన్ లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులు అందరికి ఎటువంటి




ఆంక్షలు లేకుండా ఇంటి స్థలాలు ఇచ్చి, పక్కా ఇల్లు నిర్మాణం చేపట్టి ఇవ్వాలని తెలిపారు. జర్నలిస్టు భవనాలు లేకపోవడం వలన ప్రస్తుతం జర్నలిస్టులు రోడ్ల మీద గడిపే దయనీయమైన పరిస్థితి దాపురించిందని అన్నారు. అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. యూనియన్ లకు అతీతంగా జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేపడతామని అన్నారు. తమ పిలుపును అందుకుని యూనియన్ లకు అతీతంగా వచ్చి శాంతి దీక్షకు మద్దతు ఇచ్చిన జర్నలిస్టులు అందరికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు




కందుకూరి యాదగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గుండా శ్రీనివాస్ గుప్త, బంటు కృష్ణ, బూపతి రాములు, వేణుమాధవ్, పి. సైదిరెడ్డి, తొలిదశ ఉద్యమకారులు బొమ్మిడి లక్ష్మినారాయణ, బచ్చు పురుషోత్తం, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, కొండా శ్రీనివాస్, మల్లికార్జున్, పల్లె మణిబాబు, కొండ్లె క్రష్ణయ్య, జలగం మల్లేష్, గట్టు అశోక్, క్యూ న్యూస్ రిపోర్టర్ శ్రీనివాస్, ఉయ్యాల నర్సయ్య, దేవరగట్ల సతీష్, మామిడి శ్రవణ్, జహీర్, వాసా చంద్రశేఖర్, సోమా సుమన్, అహ్మద్ పాషా, పడిసిరి వెంకట్, వల్దాస్ శంకర్, లతో పాటు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మహ్మద్ గౌసుద్దిన్, దుర్గం బాలు, చిరంజీవి, వెంకట్, సాయి కృష్ణ , మధుసూధన్ , శ్రీకాంత్, మామిడి రవి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలి




**- లీస్టులో పేర్లు వచ్చిన తర్వాత ఆదాయం సర్టిఫికెట్స్ అడగటం సరికాదు**

**- సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు.**

గరిడేపల్లి జనవరి 17 నిజం చెపుతాం న్యూస్.అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి రావటానికి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అధికారం లోకి వచ్చిన తర్వాత పూర్తిగా అమలు చేయకుండా, అరకొరగా అమలు చేసి చేతులు దులుపుకోవటం సరి కాదని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం రోజు సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం ఎంపీడీఓ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం వచ్చిన రేషన్ కార్డుల జాబితా లో అర్హులైన అందరి పేర్లు రాలేదని, మండలం లోని అన్ని గ్రామాలలలో కూడా పరిస్థితి ఇదే విదంగా వున్నదని ఆయన అన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించి, ఆన్లైన్ చేసిన తర్వాత కూడా కొన్ని పేర్లు వచ్చి కొన్ని పేర్లు రాకపోవడం దారుణం అని, ప్రభుత్వం ఇప్పటికైనా అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇచ్చి పేదలకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం జాబితా లో పేర్లు వచ్చిన వారిని కూడా ఆదాయం సర్టిఫికెట్ అడగటం అంటే, జాబితాలో పేర్లు వచ్చిన అందరికి కూడా రేషన్ కార్డులు ఇచ్చే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని అర్ధం అవుతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, యడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, గోధుమల ఈశ్వరాచారీ, ద్దైద చద్రాక్, గోవిందు, బాలకృష్ణ, చందాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిజం చెపుతాం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

నేరేడుచర్లజనవరి 17 (నిజం చెపుతాం): ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిజం చెపుతాం దిన పత్రిక ముందంజలో ఉందని నేరేడుచర్ల ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి తెలిపారు నిజం చెపుతాం దినపత్రిక ప్రతినిధి దేవులపల్లి శంకరాచారి ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి గారికి ఎంపీడీవో కార్యాలయంలో క్యాలెండర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి ఎస్టీ సేల్ మండల అధ్యక్షులు పాండు నాయక్ ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వాసవి అమ్మకు గౌరవం జిల్లా చైర్మెన్ గా కందిబండ శ్రీనివాసరావు

నేరేడుచర్ల జనవరి 17 ( నిజం చెపుతాం న్యూస్): వాసవి క్లబ్ అమ్మకు గౌరవం జిల్లా చైర్మెన్ గా నేరడుచర్లకు చెందిన ప్రముఖ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ల నాయకుడు కందిబండశ్రీనివాసరావునియమితులయ్యారు, ప్రస్తుతం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు, ఆయన గతంలో చేసిన సేవలను గుర్తించి వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అమ్మకు గౌరవం జిల్లా చైర్మెన్ గా నియమించారు, ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వాసవి క్లబ్ కు వాసవి మాతాకు విశిష్ట సేవల నందిస్తానని పేర్కొన్నారు, కందిబండ శ్రీనివాసరావు నియామకం పట్ల ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ వనిత క్లబ్బుల సభ్యులు నాయకులు హర్షం ప్రకటించారు.




## అర్హులైన వారికి, ఇందిరమ్మ ఇల్లులు, రేషన్ కార్డులు మంజూరు చేయాలి

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి.**

**- తాసిల్దార్ సైదులు గౌడ్ కు వినతి పత్రం అందించారు.**



నేరేడుచర్ల జనవరి ,17 (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల పట్టణ బిజెపి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో నేరేడుచర్ల ఎమ్మార్వో సైదులుని కలిసి అర్హులైనవారికి ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లులు, రేషన్ కార్డులు, ఇవ్వాలని పట్టణ బిజెపి అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి అన్నారు.నేరేడుచర్ల పట్టణంలోని అర్హులైన నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలని రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇళ్లస్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలం కూడా కేటాయించి ఇంటిని మంజూరు చేయాలని, అర్హులను ఎంపిక చేయటంలో అధికార పార్టీ జోక్యం లేకుండా చూడాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు జూలూరు అశోక్ , కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి , సీనియర్ నాయకులు అంబటి నాగేశ్వరావు ,రమణ , బూత్ అధ్యక్షులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి , కాలం నాగయ్య , ఎడవల్లి సైదిరెడ్డి , దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై నిజం చెబుతాం ముందంజ

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మందుల భాను కిరణ్**

తుంగతుర్తి ప్రతినిధి జనవరి 17 నిజం చెపుతాంప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై నిజం చెబుతాం దినపత్రిక ముందంజలో ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మందుల భాను కిరణ్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిజం చెబుతాం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మండల పార్టీ అధ్యక్షుడు దొంగారి గోవర్ధన్ రుద్ర రామచంద్రరావు పాల్వాయి నగేష్ కలకోట్ల మల్లేష్ మిట్ట గడుపుల అనూక్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, గంగరాజు యాదవ్, స్వర్గం నరసయ్య, కాసర్ల గణేష్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిజం చెపుతాం ముందంజ



## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మందుల భాను కిరణ్

తుంగతుర్తి ప్రతినిధి జనవరి 17 నిజం చెపుతాంప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై నిజం చెబుతాం దినపత్రిక ముందంజలో ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మందుల భాను కిరణ్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిజం చెబుతాం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మండల పార్టీ అధ్యక్షుడు దొంగారి గోవర్ధన్ రుద్ర రామచంద్రరావు పాల్వాయి నగేష్ కలకోట్ల మల్లేష్ మిట్ట గడుపుల అనూక్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, గంగరాజు యాదవ్, స్వర్గం నరసయ్య, కాసర్ల గణేష్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యం నీ ఆశయమైతే చదువే ఆయుధం

## - చెరుకుపల్లి కిరణ్



కోదాడ రూరల్ న్యూస్ జనవరి 17( నిజం చెపుతాం )సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండల పరిధిలో సంక్రాంతి సందర్భంగా కాపుగల్లు గ్రామంలో నిర్వహించినటువంటి చెస్ క్యారమ్స్ పోటీలలోని విజేతలకు బహుమతులు అందించే బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి స్వేరోస్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చెరుకుపల్లి కిరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు..ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపకరిస్తాయని,అలాగే ఆటపాటలతో పాటు విద్యార్థులు చదువుల్లోనూ రాణించాలని ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాధించడానికి చదువుని ఒక ఆయుధంగా మలుచుకోవాలని తద్వారా సమాజం దేశం అభివృద్ధికి పాటుపడాలని కోరారు.ఇతర అతిథులతో కలిసి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో అంబోజి వెంకటేశ్వర్లు,సింధుజ,మిట్ట గడుపుల శివాని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# జలమండలి ఎండి అశోక్ రెడ్డి ని కలిసిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 17 (నిజం చెబుతాం)శు క్రవారం ఖైరతాబాద్ లోని హెచ్ ఎమ్ డబ్ల్యు ఎస్ ఎస్ బి ఎండి అశోక్ రెడ్డి ని చర్లపల్లి డివిజన్ లోని డెక్కన్ కాలనీ, నేతాజీ నగర్, గణేష్ నగర్, లక్ష్మీ నగర్, వెంకట్ రెడ్డి నగర్, వి ఎన్ రెడ్డి నగర్, బి ఎన్ రెడ్డి, నాగార్జున నగర్, సోనియా గాంధీ నగర్, ఐజి కాలనీ, హనుమాన్ కాలనీ, చక్రీపురం, పలు కాలనీ లోని ఎమర్జెన్సీ యూజీడి లైన్స్ శాంక్షన్ కోరుతూ చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వినతి పత్రాన్ని అందజేశారుఅలాగే అశోక్ రెడ్డి చొరవతో ప్రివెంటింగ్ డీసెల్టింగ్ వర్క్ వలన యు జి డి పైపులోని మట్టి పొడుకలను ముందుగానే తొలగించి ప్రజలకు ఇబ్బంది కలకుండా చేస్తున్నందుకు మరియు ప్రజా ప్రతినిధులకు భారం తగించినందుకు కార్పొరేటర్ హర్షం వ్యక్తం చేశారు

# కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

## - తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ బి ,ఈడి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 17( నిజం చెబుతాం)ప్రజా నాయకుడు, పిలిస్తే పలికే నేత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అలుపెరుగని ప్రజా సేవకులు, నిత్య కృషివరులు, నిరాడంబరులు నిగర్వి దానంలో కర్ణుడు గుణంలో రాముడు ప్రజా నాయకుడు కార్యసాధకుడు,కల్వకుర్తి అభివృద్ధి ప్రదాత,పేదల పెన్నిధి, విద్యావంతుడు, మంచి మనస్సు గల ప్రజల మనిషి జనహృదయనేత పిలిస్తే పలికే మన ప్రియతమ నాయకులు విలువలేరిగిన నాయకుడు పరిణితి చెందిన రాజనీతి రాజనీతజ్ఞుడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నగారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ...ఈ కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతూ నూతన ఉత్తేజంతో మరింత ముందుకు సాగాలని ఆశిస్తూ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ అందరి మన్ననలు పొందిన అభిమాన నాయకుడికి మరొక్క మారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము

# పరమేశ్వర్‌రెడ్డిని కలిసిన మల్లాపూర్ కురుమ సంఘం నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 17 (నిజం చెబుతాం)మల్లాపూర్ కురుమ సంఘం నాయకులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం కురుమ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పరమేశ్వర్‌రెడ్డి ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా నాయకులు పరమేశ్వర్‌రెడ్డి కి తలపాగ చుట్టి కురుమల సంప్రదాయాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మాలాపూర్ కురుమ సంఘము నాయకులు బెల్లం గట్టయ్య బెల్లం బక్కయ్య ,పర్వతాలు ,చిగుర్ల శ్రీనివాస్ ,బర్మ చంద్రశేఖర్ వీరేష్ , వీరాస్వామి ,శ్రీశైలం ,నర్సింహ పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్లో ఏ.ఎస్.ఐ. గా విధులు నిర్వహించిన అమరారపు సైదులు కి ఎస్.ఐ.గా ప్రమోషన్



## - ఎస్సై రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం.

నేరేడుచర్ల జనవరి ,17 ( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల ఏ.ఎస్.ఐ .గా బాధ్యతలు నిర్వహించిన అమరారపుసైదులుకి ఎస్.ఐ.గా ప్రమోషన్ రావడంతో శుక్రవారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లో ఎస్సై రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో ఎస్సైగా ప్రమోషన్ పొందిన అమరారపుసైదులు కి ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్.ఐ.గా ప్రమోషన్ పొందిన అమరారపుసైదులుకి ప్రత్యేక అభినందనలు,కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు.

# ఉప్పల్ డిగ్రీ కళాశాలలో జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 17 (నిజం చెబుతాం)ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ రెండు రోజుల నుండి అన్ని ఇతర డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్-ఎస్ విద్యార్థులచే ప్రారంభమయ్యే రహదారి భద్రత మాస ప్రారంభ వేడుకలకు ఎన్ వై కే ఎస్ డి వై ఓ ఐజయ్య ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ్ కుమార్ .ట్రాఫిక్ నియమాలు నిబంధనలపై దృష్టి సారించారు.డ్రంకెన్ డ్రైవింగ్, మొబైల్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్, డి యల్ , మైనర్ డ్రైవింగ్, ఓవర్ లోడ్ విద్యార్థులు వాహనాల్లో ప్రయాణీకులు, వాహనాల మధ్య దూరం, జీబ్రా లైన్లు, నో ఎంట్రీ మొదలైన విషయాల గురించి అవగాహన కల్పించడం జరిగింది, ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ్ కుమార్, ఎన్ వై కే ఆర్ ఐజయ్య , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లక్ష్మీ మాధవి, కళాశాల ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు

# రేషన్ కార్డు దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రారంభం, పర్యవేక్షించిన లో కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 17 (నిజం చెబుతాం)నాచారంలో జరుగుతున్న రేషన్ కార్డు దరఖాస్తుదారుల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని సరస్వతి నగర్ కాలనీలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాచారం డివిజన్లో దరఖాస్తు చేసుకున్న సుమారు 689 మంది దరఖాస్తుదారుల ఇంటి వద్దకే వచ్చి అధికారులు వెరిఫికేషన్ చేస్తారని తెలియజేశారు. ఇందుకోసం ముగ్గురు అధికారులను ఏర్పాటు చేసినట్లుగా తెలియజేశారు ఎవరు కూడా వెరిఫికేషన్ కొరకు అధికారులకు గాని వేరే ఇతర వ్యక్తులకు గాని డబ్బులు అడిగినా లేదా ఎవరైనా డిమాండ్ చేసిన కార్పొరేటర్ కు ఫిర్యాదు చేయాలని ఎవ్వరు కూడా డబ్బులు ఇవ్వవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాక్ ఇంజనీర్ సంతోష్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి సూర్యాపేటజిల్లా ఆరోగ్య చైర్మెన్ రాచకొండ శ్రీనివాసరావు నియామకం



నేరేడుచర్ల జనవరి, 17 ( నిజం చెపుతాం న్యూస్):వాసవి క్లబ్ జిల్లా ఆరోగ్య శిబిరాల చైర్మెన్ గా నేరేడుచర్లకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య సంఘం నాయకుడు రాచకొండ శ్రీనివాసరావు నియమితులైనారు, ఆయన గతంలో వాసవి క్లబ్ నేరేడుచర్ల అధ్యక్షుడిగా, జోన్ చైర్మెన్ గా, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా, ప్రముఖ దైవ క్షేత్రం సోమప్ప ఆలయ కమిటీ చైర్మెన్ పని చేశారు, వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘాలకు చేసిన సేవలను గుర్తించి వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి జిల్లా ఆరోగ్య శిబిరాల చైర్మెన్ గా నియమించారు, ఈ సందర్భంగా రాచకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఆరోగ్య ఇన్ చార్జి గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వాసవి క్లబ్ కు గతంలో కన్నా ఇంకా మెరుగైన సేవలందిస్తానని అన్నారు, ఆయన నియమకం పట్ల స్థానిక వాసవి వనిత క్లబ్ సభ్యులు ఆర్యవైశ్య సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు,

# మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు బండబావి స్థలాన్ని సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 17 (నిజం చెబుతాం )మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ ఓల్డ్ మీర్పేట్ ఎన్టీఆర్ నగర్లో మున్సిపల్ అధికారులతో కలిసి మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు విషయమై బండబావి స్థలాన్ని సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇంత విశాలమైన స్థలం ఉందని, ఈ స్థలం అభివృద్ధి దృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ గతంలో రోనాల్డ్ రాస్ గారి బృందం సందర్శించిందని గుర్తు చేశారు. మల్లాపూర్ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో సహకారం అందించాలని కోరారు. మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు సంబందించిన లెటర్స్ అన్ని జోనల్ కమిషనర్ కి ఎస్ఈ కి అందించామని ఈ విషయంలో సహకారం అందిస్తే స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్స్ నుండి డీఈ రవీందర్, డీఈ ఉమా మహేశ్వరి, మెయింటెనెన్స్ నుండి డీఈ రూప, ఏఈ లింగారావు, ఏఈ భారత్, వర్క్ ఇనస్పెక్టర్ చారి స్థానిక నాయకులు కటార్ల భాస్కర్, నరసింహ గౌడ్, భానురి రాకేష్, వేణు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వెంకటచారి, రామకృష్ణ, వాసు చారి, రంగు ప్రసాద్, రాజు, శ్రీనివాస్, శ్యామ్, విజయ్, అంజి, నిసార్ అహ్మద్ గోరి, సంజయ్, కృష్ణ, ప్రవీణ్,



శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

# రేషన్ కార్డుల తనిఖీ...



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ జనవరి 17 నిజాంసాగర్ మండల కేంద్రంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామపంచాయతీ , మంగళూరు గ్రామపంచాయతీల పరిధిలో సెక్రటరీలు జ్యోతి, రమ్యశ్రీ, లు శు క్రవారం రేషన్ కార్డుల వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా వారు రేషన్ కార్డులో లబ్ధిదారులు, రేషన్ కార్డులో నమోదు కానీ వారి వివరాలు సేకరించారు. దీంతోపాటు ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా అందించన సంక్షేమఫలాలు తదితర వివరాలను నమోదు చేసుకుని ఉన్నత అధికారులకు వివరాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు పల్లి సెక్రటరీ జ్యోతి, మంగళూరు సెక్రటరీ రమ్యశ్రీ, కారోబార్ నందు, పంచాయతీ వర్కర్స్ సుబ్బురి బాగయ్య, గైని విట్టవ్వ, శ్యామయ్య, తదితరులు ఉన్నారు.

# గిరి కొత్త పల్లికి బస్సు నడపాలని మేనేజర్ కు వినతి



మాడ్గుల జనవరి 17 (నిజం చెచపుతాం):మాడ్గుల మండలంలోని గిరి కొత్తపల్లి గ్రామానికి బీటి రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ గత కొన్ని సంవత్సరాల నుండి ఆర్టీసీ బస్సులు రాక సాధారణ ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రామానికి చెందిన న్యాయవాది ఇట్టే సాయికుమార్ రెడ్డి గమనించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకుపోయి సమస్యను వివరించగా ఆయన తక్షణమే స్పందించి ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ తో ఫోన్ లో మాట్లాడి ఆయన సిఫారసు చేసిన లెటర్ ను న్యాయవాది ఇట్టే సాయి కుమార్ రెడ్డి గ్రామస్తులతో కలిసి డిపో మేనేజర్ కు శుక్రవారం అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో గ్రామానికి బస్సులు పంపే ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పినట్టు సాయి కుమార్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇట్టే వెంకటరెడ్డి,గ్రామస్తులు పోడేండ్ల రాములు,బాలమియా,బిరుదు వెంకటయ్య,జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటల పోటీలను క్రీడా స్ఫూర్తితో నిర్వహించాలి



**- తాజా మాజీ జెడ్పీటిసి జి పి ఆర్..**

మాడ్గుల 17 (నిజం చెపుతాం): ఆటల పోటీలను రాజకీయాలకతీతంగా క్రీడా స్ఫూర్తితో నిర్వహించి చదువుకుంటున్న విద్యార్థులు యువతలో స్నేహబంధాలను పెంపొందించేలా నిర్వాహకులు కృషి చేయాలని తాజా మాజీ జెడ్పీటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి అన్నారు.సంక్రాంతి పర్వదినం సందర్భంగా పకీరాతండ క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్లో పకీరతండ టీం జయరాం తాండ టీం పైన గెలిచారు.ఈ సందర్భంగా మొదటి బహుమతి - 25000 ప్రభాకర్ రెడ్డి తాజా మాజీ జడ్పీటీసీ బహుమతి ఇచ్చారు.రెండవ ప్రైజ్ - 15000 అప్పారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ఇచ్చారు,ఈ కార్యక్రమంలో స్పాన్సర్లు - ఆర్.జాను, కె.శ్రీను భావోజీ, ఆర్.రఘు, ఆర్ రవి, ఆర్ సికిందర్. ఆర్ సంతోష్,.జె అంజి, వి శ్రీను, ఆర్ రాందాస్, వి దేవీలల్, ఆర్ భాష తదితరులు సహకరించినట్లు మాజీ సర్పంచ్ జగదీష్ నాయక్, జయేందర్ లు చెప్పారు.

# తెలంగాణ రక్షణ సమితి టి.ఆర్.ఎస్(డి)ఆధ్వర్యంలో రైతు ఆకలి దీక్ష




భద్రాచలం జనవరి 17 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:టిఆర్ఎస్ ( డి) ఆధ్వర్యంలో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలలో రైతుల కోసం రైతు ఆకలి దీక్ష చేపడుతున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారురైతులు రుణమాఫీ లేక, రైతు భరోసా అందక, రైతులకు బ్యాంకుల నుండి రుణాలు అందక, నాణ్యమైన వ్యవసాయ క్రిమిసంహారక, రసాయనిక మందులు అందక, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, కౌలు రైతులకు కౌలు భద్రత చట్టం లేకపోవడం వల్ల, రైతు భరోసా సక్రమంగా అమలు కాకపోవడం వల్ల, రైతులకు సరైన మార్కెటింగ్ గిడ్డంగి సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతూ తెలంగాణ రైతన్న అప్పుల ఊబిలో కూరుకొని పోయాడు. అందుకే తెలంగాణ రైతాంగం కోసం రైతు ఆకలి దీక్షను చేపడుతున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ప్రకటించారు.తెలంగాణ రైతన్న అప్పుల ఊబిలోనే పుడుతున్నాడు, అప్పుల ఊభిలోనే జీవిస్తున్నాడు, అప్పుల ఊబిలోనే మరణిస్తున్నాడు, తన కుటుంబానికి అప్పులనే వారసత్వంగా ఇస్తున్నాడు. దీనికి కారణం పాలకులు కాదా అని ప్రశ్నిస్తున్నాను రైతు పండిస్తున్న వరి, మిర్చి, పత్తి, పసుపు, మొక్కజొన్న, చెరకు, మొదలైన పంటలకు నాణ్యమైన వ్యవసాయ విత్తనాలు అందడం లేదు. మధ్య దళారుల వల్ల రైతు ఆర్థికంగా నష్టపోతున్నాడు. బ్యాంకులు సకాలంలో రుణాలు ఇవ్వాలి. గ్రామీణ బ్యాంకులు, ప్రైమరీ అగ్రికల్చరల్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ రైతులకు పండించే పంటలకు వడ్డీ లేని రుణ సౌకర్యాలను కల్పించే స్థితి తెలంగాణలో వచ్చినప్పుడే రైతు రాజుగా, రారాజుగా తెలంగాణకు వెన్నుముకగా నిలుస్తాడని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.

# భద్రాచలం లో జాతీయ రోడ్డు మాసోత్సవాలు, బైక్ ర్యాలీ

**- వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అని పిలుపునిచ్చిన ఎంవిఐ సంఘం వెంకట పుల్లయ్య**



భద్రాచలం జనవరి 17 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:శుక్రవారం ఉదయం 11 గంటల సమయం నందు ఎస్పీ ఆదేశానుసారం భద్రాచలం ఏ ఎస్ పి సూచనల మేరకు భద్రాచలం ఎంవిఐ సంఘం వెంకట పుల్లయ్య,సి ఐ వై.సంజివరావు ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా భద్రాచలం బ్రిడ్జి సెంటర్ వద్ద నుండి బైక్ ర్యాలీని చేయడం జరిగిందిఇట్టి ర్యాలీ భద్రాచలం బ్రిడ్జి వద్ద నుండి చర్ల రోడ్డు హోండా షోరూం వరకు వెళ్లి అక్కడ నుండి మరల కూనవరం రోడ్డు సీఆర్పిఎఫ్ క్యాంపు చేరుకొని మరల అంబేద్కర్ సెంటర్ మీదుగా ఫారెస్ట్ చెక్ పోస్ట్ వరకు వచ్చి ర్యాలీ ముగిసిన అనంతరం అంబేద్కర్ సెంటర్లో వాహనదారులకు హెల్మెట్ గురించి అవగాహన కల్పించిన సంఘం వెంకట పుల్లయ్య మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ఇట్టి కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి శ్రీ విక్రాంత్ కుమార్ సింగ్, ఎంవిఐ వెంకట పుల్లయ్య మరియు భద్రాచలం పట్టణ ఎస్ ఐ మధుప్రసాద్, భద్రాచలం టౌన్ ఎస్ ఐ విజయలక్ష్మి మరియు ఫైర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ట్రాఫిక్ సిబ్బంది,టౌన్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది,ఫారెస్ట్ సిబ్బంది మరియు ఆర్ టి సి డి ఎం మరియు సిబ్బంది పట్టణ యువత పాల్గొన్నారు.ఇట్టి ర్యాలీ కార్యక్రమంలో సుమారు 100 బైకులు ర్యాలీలో పాల్గొన్నాయి.

# గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం...

**- గత నాలుగు సంవత్సరాలుగా మార్కెట్ కమిటీ లేకపోవడం దురదృష్టకరం: అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్...**

**- వైఎస్ఆర్ వలె రేవంత్ రెడ్డి కూడా రైతులకు పెద్దపీట వేస్తున్నారు...**

**- 50 ఎకరాల స్థలం కేటాయించేందుకు సీఎంను కోరుతాం...**





గండిపేట్, జనవరి 17 (నిజం చెపుతాం): గత నాలుగు సంవత్సరాలుగా మార్కెట్ కమిటీ లేకపోవడం దురదృష్టకరమని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. శుక్రవారం గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తలారి మల్లేష్, వైస్ చైర్మన్ గా కావలి చంద్రశేఖర్, మెంబర్లుగా మునీర్ అహ్మద్, కురువ పాండు, లక్ష్మణ్ రెడ్డి, బండారి శంకర్, బి. ప్రహల్లాద రెడ్డి, అబ్దుల్ వాసిం, ఏ. గణేష్ రెడ్డి, కే. మధుసూదన్ రెడ్డి, ఓం. ప్రకాశ్ రెడ్డి, ఎం. రఘుపాల్ రెడ్డి, కె. జగన్నాథ్ రెడ్డి, ఆర్. వెంకట్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గుడిమల్కాపూర్ మార్కెట్ పెద్దదని, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రైతులు అధికంగా ఈ మార్కెట్ కు పండించిన కూరగాయలు, పూలు తెస్తారని తెలిపారు. మార్కెట్లో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, వ్యాపారులకు కూడా మేలు జరిగేట్లు నిర్ణయాలు ఉండాలని మార్కెట్ కమిటీ కి సూచించారు. వైయస్సార్ వలె రేవంత్ రెడ్డి కూడా రైతులకు పెద్దపీట వేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ సరిపోవటం లేదని రాబోయే రోజుల్లో 50 ఎకరాల స్థలం రైతులకు కేటాయించేందుకు సీఎంను కోరి మార్కెట్ ను తరలించేందుకు కృషి చేస్తామని చెప్పారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నుంచి పూలు, కూరగాయలు అధికంగా వస్తాయని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఈ సర్కార్ 6 గ్యారంటీలు సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి తలారి మల్లేష్ కు రావడం సంతోషం వ్యక్తం చేశారు. రైతులకు మేలు జరిగే నిర్ణయాలు పాలకవర్గం పనిచేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రిని 50 ఎకరాలు రైతుల కోసం కేటాయించాలని తాము కోరుతామని తెలిపారు. అనంతరం గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి మల్లేష్ మాట్లాడుతూ మార్కెట్లోని రైతులకు, వ్యాపారులకు న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. కూరగాయలు, పూలు పాడవకుండా కోల్డ్ స్టోర్లు ల తో పాటు రైతులకు విశ్రాంతి కోసం కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ పదవి నాకు వచ్చేందుకు సహకరించిన పెద్దలందరికీ కృతజ్ఞతాభివందనాలు అని తెలిపారు. మార్కెట్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అందరికీ సమన్వయంగా కృషి చేస్తామని వైస్ చైర్మన్ కే. చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యాదయ్య, శంకర్, శ్రీహరి, కౌసర్ మొయినుద్దీన్ కాంగ్రెస్ నాయకులు ముంగి జైపాల్ రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**స్థానిక కాంగ్రెస్ నాయకులు అరెస్ట్...**

గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో తమకు చోటు కల్పించకుండా అన్యాయం చేశారని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు గత మూడు రోజుల క్రితం నిరసన వ్యక్తం చేయడంతో శుక్రవారం ఉదయం వారందరినీ లంగర్ హౌస్, టప్పాచ బుత్ర స్థానిక పోలీసులు అరెస్టు చేసి మధ్యాహ్నం వరకు పోలీస్ స్టేషన్ లో ఉంచారు.

# తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల బీసీ ముఖ్య నాయకుల సమావేశం...



శేరిలింగంపల్లి, జనవరీ 17 ( నిజం చెపుతాం ) : - శ్రీ కస్తూరి గోపాలకృష్ణ జై బిసి జాతీయ అధ్యక్షులు చైర్మన్ ఆధ్వర్యంలో కొండాపూర్ బీసీ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ కార్యాలయంలో బీసీ తెలంగాణ రాష్ట్ర సంఘాల మరియు ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర బీసీ సేవాదళ్ అధ్యక్షులు ఒంగూరు శ్రీనివాస్ యాదవ్, శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ , తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బి కృష్ణ, శేరిలింగంపల్లి బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ టీఎన్జీవోస్ కాలనీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు మధుకర్ చారి, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి జంగం గౌడ్ కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు నీలం లక్ష్మీనారాయణ ముదిరాజ్, పెద్దలు శ్రీనివాస్ ప్రభాకర్ యాదవ్ అభిమానులు ముఖ్యులు సమావేశంలో పాల్గొన్నారు. మొదటగా జై బీసీ అధ్యక్షులు గోపాలకృష్ణ మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో బీసీ చైతన్య రథయాత్ర చేపట్టడం జరుగుతుందని మొదటగా శేరిలింగంపల్లి నియోజక వర్గం 10 డివిజన్లో తిరిగి ఆ తర్వాత బాధ్యతగా పది జిల్లాలలో చుట్టివచ్చి హైదరాబాద్ జిల్లా సహా మిగతా అన్ని జిల్లాలను 33 బీసీల రథయాత్రను చేపట్టి బీసీలను చైతన్యపరిచి ఏకం చేసి రాజ్యాధికార దిశగా తీసుకెళ్దామని చెప్పడం జరిగింది ఈ విషయంలో మేధావులు పెద్దలు బీసీ నాయకులు అందరూ సహకరించి బీసీ రథయాత్రను విజయవంతం చేయాలని బీసీలకు పిలుపునిచ్చారు. తెలంగాణ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తన సందేశంలో మనం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో రథయాత్రను శేర్లింగంపల్లి 10 డివిజన్ నుంచి ప్రారంభించి హైదరాబాద్ 150 డివిజన్లో విస్తరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా చేయతలపెట్టిన రథయాత్రను శాయశక్తుల సమన్వయంతో మరియు సహకారంతో తప్పకుండా విజయవంతం చేస్తామని నాకు నమ్మకం ఉంది. అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ సర్పంచ్ నుండి ఎంపీటీసీ జెడ్పిటిసి మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ వార్డు నెంబర్ ఎన్నికల్లో పోటీ చేయించి గెలుపు కోసం నూటికి నూరు శాతం సహకరించి మన ఓట్లు మనకే బీసీ ల ఓట్లు బీసీలకు తప్పకుండా వేసుకుందామని బీసీ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ అడుక్కుంటే అగ్రవర్ణాల వారు అధికారం మనకు ఇవ్వరు పోటీ చేసి గెలిచి నిలిచి తీరాలి బీసీల ఐకమత్యమే మనకు బలం ఓటు మన ఆయుధం ఓట్లతో గెలవాలి మన ఓటు మనకు అంటూ నినాదంతో గెలుద్దాం సాధిద్దాం. 26 జనవరి నాడు జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ ఫిబ్రవరి నెలలో జరగాల్సిన రథయాత్ర మనం సహాయ సహకారాలతో శాయశక్తుల పని చేస్తూ విజయవంతం చేద్దామని బీసీలకు తెలియజేయడం జరిగింది శేరిలింగంపల్లి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ముఖ్యంగా సేరి లింగంపల్లి బీసీలు సహకరించే విధంగా పోరాటం చేయడం మరియు ఉద్యమ రూపంలో మన ధర్మంగా భావించాలని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలని సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమం నిర్ణయించడం జరిగింది తేదీ మీకు తర్వాత ఫోన్ల ద్వారా తెలియజేయగలరము. బీసీలు పోటీ చేయడానికి సంసిద్ధం కావాలని మొట్టమొదట శేర్లింగంపల్లిలో పది డివిజన్లో మన జెండా ఎగురవేయాలని దానికి నూటికి నూరు శాతం మేము సహకరిస్తూ ముందుకు వస్తామని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు బీసీ నాయకులు సంఘానికి సంప్రదించాలని పిలుపునిచ్చారు ముఖ్యంగా శేర్లింగంపల్లిలో ఉన్న ప్రజానీకం 56% మనం . ఓట్లు మనవే సీట్లు మనవే . 50% సీట్లు గెలవాలని తెలియజేశారు కొండాపూర్ డివిజన్ అధ్యక్షునిగా లక్ష్మీనారాయణ ముదిరాజు సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా జంగం గౌడ్ ను నియమించడంజరిగింది శేర్లింగంపల్లి 26 జనవరి నాడు జెండా ఎగరేసి కార్యక్రమము సకు సహకరించాలని ఫిబ్రవరిలో జరిగే రథయాత్ర కార్యక్రమంలో బీసీలందరూ సహకరించాలని కోరడం జరిగింది బీసీ పెద్దలు చాలామంది ప్రసంగించడం విశేషం శేరిలింగంపల్లి నియోజక వర్గం ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ మరియు ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బి కృష్ణ మాట్లాడుతూ అన్ని కార్యాక్రమాల్లో మీకు సహకరిస్తామని మీ వెంటే ఉంటామని రథయాత్రలో గాని జెండా కార్యక్రమంలోని అన్ని స్నేహపూర్వకంగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. మధుకరాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులను సమీకరించి సమన్వయంతో సహకరిస్తూ సహాయ సహకారాలు అందిస్తూ మీ వెంటే ఉంటూ బీసీ జెండాను ఎగురవేద్దామని చెప్పడం జరిగింది. వందన సమర్పణ ఆర్ .కే . సాయన్న ముదిరాజ్ వందన సమర్పణ తెలియజేస్తూ ప్రతిబిసి కార్యకర్త నాయకులు అభిమానులు పెద్దలు సంఘాలు మరియు బీసీలందరూ ఏకమై పోరాటంతో సాకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ వందన సమర్పలతో జయప్రదంగా సమావేశం ముగించడం జరిగింది. పెద్దలు శ్రీనివాస్ ప్రభాకర్ ఇద్దరు చాలామంది పాల్గొనడం జరిగింది.

# ఐఆర్సిఎస్ ఆధ్వర్యంలో... కేన్సర్ నిర్ధారణ కొరకు ఉచిత వైద్య శిబిరాలు..



భద్రాచలం జనవరి 17 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎస్ఆర్ వాసవి అసోసియేషన్ యుఎస్ఎ. వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో నేటి వరకు ఉచితంగా 903 మందికి కంటి ఆపరరేషన్లు ప్రఖ్యాతి చెందిన 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ వారి సారథ్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంకు ఎ. శ్రీరాములు, జనరల్ సెక్రటరీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్రశాఖ ముఖ్య అతిథిగా పాల్గొని కళ్ళజోళ్ళ పంపిణీ చేసి ఈ కార్యక్రమం చేపట్టిన స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాదారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల పేద గిరిజన ప్రాంతమైనటువంటి భద్రాచలంలో కేన్సర్ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రత్యేక వైద్యశిబిరాలు ఐఆర్ ్ఎస్ భద్రాచలం ఆధ్వర్యంలో చేపడతామని, అదే విధంగా ఐఆర్ఎస్ఎస్ రక్తనిధి కేంద్రానికి కావలసిన ఆధునిక పరికరాలు అందజేయుటకు చర్యలు చేపడతామని శ్రీరాములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో యస్.వెంకటపుల్లయ్య, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ భద్రాచలం వారు మాట్లాడుతూ అంధత్వ నివారణ కొరకు స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా. ఎస్.ఎల్.కాంతారావు డిస్ట్రిక్ కో ఆర్డినేటర్, ప్రోగ్రాం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ వారి అనుమతితో, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలంబి.రాహుల్, సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు ఈ కార్యక్రమమును నిర్వహించినారని వారికి ధన్యవాదాలు తెలుపుతూ, నేటి వరకు 1200 మందికి కంటి అద్దాలు అందించేందుకు ఎంపిక చేయడం జరిగిందిని, 900 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్.ఎల్.కాంతారావు, లయన్.జి. రాజారెడ్డి, లయన్ వై. సూర్యనారాయణ, చారుగుళ్ళ శ్రీనివాస్, డా.వై. భాను ప్రసాద్, డా. వి. కామేశ్వరరావు, జి.సంజీవరావు, రొటేరియన్ కె. అబ్రహం, జి. సుధాకర్రావు, డా.ఆర్.నారాయణ, గోళ్ళ భూపతిరావు, లయన్ పి. సీతారామిరెడ్డి, మారుతి కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థులకు శారీరక మానసిక ఉత్సాహం..

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పద్మ**
**- ఉత్సాహభరిత వాతావరణంలో డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి ఆటల పోటీలు**

భద్రాచలం జనవరి 17 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పాల్వంచజిల్లాస్థాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు కోకో మరియు కబడ్డీ పోటీలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో అట్టహాసంగా శుక్రవారం నిర్వహించారు.ఈ ఆటల పోటీలను ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ.ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ అటానమస్ హోదా పొందిన తరువాత విద్యార్థులకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులందరికీ కబడ్డీ మరియు కోకో పోటీలు నిర్వహించి వారికి క్రీడల పట్ల గల ఆసక్తిని నింపడం జరుగుతుందని తెలిపారు. క్రీడలతో విద్యార్థులకు మానసిక శారీరక ఉత్సాహము లభిస్తుందని విద్యతోపాటు క్రీడలకు



కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ ఆటల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి నేడు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పిడి పొట్ల పువ్వు శ్రీనివాసరావు మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె మాధవి డాక్టర్ టి అరుణకుమారి డి రమేష్ డాక్టర్



వేముల కామేశ్వరరావు డాక్టర్ కొండలరావు విజయ ప్రసాద్ పారెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు డాక్టర్ ఎన్ శ్రీదేవి బాబ్జి ఖాన్ దీపిక రమేష్ ధర్మారావు భాను ప్రకాష్ కావ్య కరిమా శ్రీను ఏసురత్నం కరుణాకర్ పర్వీన్ వివిధ జూనియర్ కళాశాల పిఈటిలు మరియు పిడీలు కళాశాల అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

# దోపిడి రాజ్యమా.. ప్రజా రాజ్యమా...







**- సీ కత్తిగూడెంలో విచ్చలవిడిగా ఇసుక దందా**
**- నడి గోదావరిలో భారీ యంత్రాలతో తవ్వకాలు**
**- న్యూడెమాక్రసి నేత ముసలి సతీష్**

చర్ల,జనవరి17(నిజం న్యూస్)కాంగ్రెస్ ప్రభుత్వంలో దోపిడి రాజ్యం సాగుతోందా?ప్రజా రాజ్యం సాగుతోందా అని న్యూడెమాక్రసి డివిజన్ నాయకులు ముసలి సతీష్ ప్రశ్నించారు.చర్ల మండలంసీ కత్తిగూడెం ఇసుకర్యాంప్ అనేది ముఖ్యమంత్రి అండతో మూడు పువ్వులు ఆరుకాయలుగా దందా సాగుతోందని,16జెసిబిలు, భారీ యంత్రాలతో నడి గోదావరిలో వేల లారీలల్లో ఇసుక తవ్వకాలు చేపడుతున్న సంబందిత అధికారులు నోరు ఎందుకు ఎత్తడం లేదని ప్రశ్నించారు.సి కత్తగూడెం ర్యాంపులో సరిహద్దులు ఉండవా అని మండిపడ్డారు.అక్రమాల్లో అధికారుల వాటాలు ఎంతని ప్రశ్నించారు.ఓవర్ లోడ్ చేస్తున్నారని,ఈ ఇసుక ర్యాంపు అనేది అధిక లోతు తవ్వకాలు జరపడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోయి, మోటార్లలో నీరు శాతం తగ్గిపోయి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని అరోపించారు.సి కత్తిగూడెం పంచాయతీలో అందరూ మిర్చి రైతులే ఉండటం మూలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు...ఇసుక లారీలు తిరగడంతో దుమ్ము ధూళితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు..తక్షణమే సంబందిత అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.....

# సంజయ్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**- మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు.హరినాథ్ బాబు,**
**- మాజీ ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది.మల్లా రెడ్డి, భూక్యా సురేష్ నాయక**

పాలేరు జనవరి 17 నిజం చెబుతాం న్యూస్,,శుక్రవారం పాలేరు నియోజకవర్గం,ఖమ్మం రూరల్ మండలం,రాజీవ్ గృహకల్ప కు చెందిన సంజయ్ కుటుంబాన్ని పరామర్శించిన మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు.హరినాథ్ బాబు,మాజీ ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది.మల్లా రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.



ఇటీవల అనుమానాస్పద స్థితి లో మృతి చెందిన సంజయ్ కుటుంబాన్ని పరామర్శించి,వారికి తమ వంతు గా 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి,కాంగ్రెస్ అన్ని విధాలుగ అండ గా ఉంటుందని అన్నారు.సంజయ్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని పోలీస్ వారికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్.కిరణ్, ఖమ్మం రూరల్ మండల నాయకులు బానోత్.హరి నాయక్,శేష్ రెడ్డి,రాజీవ్ గృహకల్ప నాయకులు నగేష్,గోరేమియ,శ్రీను, చంద్రశేఖర్,మహేష్,రవి,నరేష్,గణేష్,సత్తార్ తదితరులు పాల్గొన్నారు

# మన ఊరు మన ఎమ్మెల్యే...

**- బిఎల్ఆర్ పర్యటన**

మిర్యాలగూడ జనవరి 17 (నిజం చెపుతాం న్యూస్) మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బిఎల్ఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా మాడుగులపల్లి మండల పరిధిలోని పాములపాడు, పోరెడ్డిగూడెం, చిరుమార్తి, అగమోత్కూర్, గుర్రప్పగూడెం, భీమనపల్లి, కాల్వలపాలెం, బొమ్మకల్, సీత్యతండా, తోపుచర్ల, ఇస్కబాయిగూడెం, గండ్రవానిగూడెం, కుక్కడం గ్రామాల్లో పర్యటించారు.గ్రామాల్లో ప్రజలను, నాయకులను కలుసుకుని సమస్యలను తెలుసుకుని, తర్వాత సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ అభివృద్ధి పోస్టర్‌ను ఆవిష్కరించారు.బత్తుల లక్ష్మారెడ్డి – బిఎల్ఆర్ మాట్లాడుతూ, గతంలో అందించిన సంక్షేమ పథకాలతో పాటు, జనవరి 26 నుంచి అమలులో ఉన్న రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను ప్రతీ లబ్ధిదారునికి చేరేలా చేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం కింద ప్రతీ గ్రామానికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని పేర్కొన్నారు.ప్రతీ గ్రామంలో రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ నాయకులు, చదువుకుంటున్న యువత, బిఎల్ఆర్ బ్రదర్స్ వంటి సభ్యులతో కలిసి గ్రామ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కమిటీలు గ్రామ సమస్యలను పరిష్కరించడంలో కీలకంగా ఉంటాయని, పని చేయని సభ్యులను కమిటీ నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు.ఇది కుల, మత, పార్టీలకు అతీతంగా గ్రామాల ఐకమత్యం పెంపొందించే దిశగా చర్య అని, గ్రామ అభివృద్ధే



తన ప్రథమ లక్ష్యమని తెలిపారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో ప్రతీ గ్రామం అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదనంగా, బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఈశ్వర బంధం కార్యక్రమాన్ని రానున్న మహాశివరాత్రి నుంచి ప్రారంభించనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# బలభద్రపురం లో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 17 బిక్కవోలు బిక్కవోలుమండలం బలభద్రపురం శ్రీ ఆంధ్రా షిర్డీ సాయి మందిరం లో శ్రీ రామయ్య జిల్లా ప్రజా పరిశీత్ ఉన్నత పాఠశాల రాయవరం లొచదువు కొన్న 10వ తరగతి 1977.78 పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది.. తమ కు విద్య నేర్పిన గురువులు కు చిరు సత్కారం చేసి వారు ఆశీస్సులు తీసుకొన్నారు. దూర ప్రాంతాల్లో నుండి వచ్చి ప్రభుత్వ ఉద్యోగులు గా మరియు ప్రముఖ పారిశ్రామిక వేత్త లు గా అన్ని రంగాలలో స్థిరబడిన వారు అంత తమ చిన్న నాటి స్నేహితులు ను కలుసుకొని సంతోషం గా ఉదయం నుండి సాయంత్రం వరకు వాళ్ళు కుటుంబం సభ్యులు తో తమ మిత్రులు ఏర్పాటు చేసిన సాంస్కృతి క కార్యక్రమం లు తిలకిస్తూ అనందం గా గడిపారు.



# ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక తోడ్పాటును అందించిన ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం జనవరి 17( నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండల పరిధిలోని టి.కొత్తగూడెం గ్రామంలోని నిరుపేద కుటుంబీకులు." కారం చెంచయ్య" ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయి, అభాగ్యులగా మారిన తరుణంలో.స్థానిక భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీ క్లబ్ వారి సహకారంతో స్థానిక మండల నాయకుల సమన్వయంతో భాదితులకు అవసరపడే నిత్యవసరఇంటి సామగ్రి మరియుఆర్థికంగా కొంత నగదునుఏర్పాటుచేస్తూ మానవత్వానికి ప్రతీకగా నిలిచినప్రజాసేవకుడు.నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, ఈ కార్యక్రమంలోదుమ్మగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతిభ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో డీఎస్పీ చంద్రభాను సీఐ సత్యనారాయణ



ఇల్లందు జనవరి 17( నిజం న్యూస్)ప్రజాప్రతిభ డైలీ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఇల్లందు ఆర్సీ ఇంచార్జి శశికుమార్ ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ల ఆధ్వర్యంలో స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఇల్లందు డీఎస్పీ ఎన్ చంద్రభాను సీఐ బత్తుల సత్యనారాయణలు శుక్రవారం ఉదయం ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు తెలుగురాష్ట్రాల్లో వెలువడుతున్న ప్రజాప్రతిభ దినపత్రిక సమాజంలోని సమస్యలు అవినీతి అక్రమాలను వెలికితీస్తూ సమాజహితానికై ప్రజాప్రతిభ పత్రిక పాటుపడుతోందని అన్నారు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి మంచి భావాలతో కూడిన పత్రిక ప్రజాప్రతిభ అని ఈ సందర్భంగా పత్రిక ఇల్లందు ఆర్సీ ఇంచార్జి శశికుమార్ ను డీఎస్పీ చంద్రభాను సీఐ బత్తుల సత్యనారాయణలు అభినందించారు ఈ కార్యక్రమంలో ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ యాదవ్ ఉపాధ్యక్షులు సురేష్ బాబు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి క్లబ్ సభ్యులు రవి మీవార్త రవికుమార్ దొడ్డ రాజు సూరజ్ సుఖాంత్ రాంబాబు బవేష్ రవి ఉస్మాన్ దొడ్డ రాజు పొడుగు రాంబాబు బొమ్మెర రమేష్ తదితరులు పాల్గొన్నారు

# షార్ట్ సర్క్యూట్ ద్వారా దగ్ధం అయిన జివిఆర్ ఫంక్షన్ హాల్ ని పరిశీలించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ జనవరి 17 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న జివిఆర్ ఫంక్షన్ హాల్ షార్ట్ సర్క్యూట్ ద్వారా ఫంక్షన్ హాల్ లో మంటలు వ్యాపించి ఫంక్షన్ హాల్ మొత్తం దగ్ధమైనది ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఫంక్షన్ హాల్ కి వెళ్లి మంటలకు దగ్ధమైన ఫంక్షన్ హాల్ ని పరిశీలించి షార్ట్ సర్క్యూట్ గల కారణాలను అడిగి తెలుసుకున్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబం పై దాతృత్వం చాటుకున్న నమిల కేదారి గౌడ

**- ఇంటి పైకప్పు నిర్మాణానికి రూ.11 వేల రేకుల అందజేత**

రాజపేట,జనవరి17(నిజంచెపుతాం)రాజపేట మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన సిరిపంగా బలనర్సమ్మ ఇంటి నిర్మాణం చేపట్టగా ఆర్థిక ఇబ్బందులకు కారణంగా ఇంటి పై కప్పు నిర్మాణానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న స్వాతి చికెన్ సెంటర్ నమిల కేదారి గౌడ్, నరేష్ గౌడ్ ఇంటి పై కప్పుకు సరిపోయే రూ.11 వేల విలువ గల రేకులను ఇప్పించారు. ఈ సందర్భంగా కేదారి గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగల్లా శ్రీనివాస్, కోయ మల్లికార్జున్, కనుకయ్య,పెద్దోళ్ల కరుణాకర్,కోయ రాజు,సగ్గు లక్ష్మన్,కోయ మధు,కోయ జాన్ ,గోళ్లేన ప్రశాంత్,అవినాష్,చింటూ తదితరులు పాల్గొన్నారు.